RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 33  గురువారం, మే 15, 2025,  పేజీలు - 8  వెల : 3/-




# 'రాజీవ్ యువ వికాసం'
## అప్లై చేసినవారికి గుడ్ న్యూస్

**హైదరాబాద్:** తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం కోసం తీసుకొచ్చిన పథకమే రాజీవ్ యువ వికాసం. ఈ పథకాన్ని మార్చి 17న అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఇక ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 2 న రుణాలు మంజూరు చేయనుంది. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు ఇవ్వనున్నట్లు రేవంత్ సర్కార్ పేర్కొంది.అయితే రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హుల ఎంపిక



ఉంటుందన్న ప్రచారంతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు లోనయ్యారు. దీంతో ఇదంతా ప్రచారమేనని.. అలాంటిది ఏమీ లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. దీంతో ఈ ప్రచారానికి తెర పడింది.

ఇదే విషయంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రాజీవ్ యువ వికాసం స్కీం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ ను ప్రాధాన్యంగా తీసుకుంటారన్న వార్తలు నిజం కాదని.. అందులో వాస్తవం లేదని అన్నారు. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. దీంతో వేల మంది దరఖాస్తుదారులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రతిపక్షనేతలు తెలంగాణ యువత జీవితాలతో ఆడుకోవద్దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా సాగుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. వీలైనంత వేగంగా లబ్ధిదారుల వడపోత చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు.

## ఒకే వేదికపై
# రేవంత్- నాగ్- అల్లు అరవింద్

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో జరుగుతు న్న 72వ మిస్ వరల్డ్ 2025 ప్రతిని ధులు, కంటెస్టెం ట్లకు రాష్ట్ర ప్రభుత్వం విందును ఏర్పాటు చేసింది. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటు ంబ సమేతంగా పాల్గొన్నారు. చారిత్రా త్మక చౌమహల్లా ప్యాలె స్.. ఈ విందుకు వేదిక అయిం ది. 109 దేశాల నుంచి వచ్చిన కంటెస్టెంట్లు, ప్రతినిధులతో చౌమొహల్లా ప్యాలెస్ మెరిసిపోయి ంది.ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఈ విందులో రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ దేశాలకు చెందిన రాయబార కార్యాలయాల ప్రతినిధులు, నగర ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. టాలీవుడ్ నుంచి ప్రత్యేక ఆహ్వానితులుగా హీరో అక్కినేని నాగార్జున, ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్, సురేష్ ప్రొడక్షన్స్ చీఫ్ దగ్గుబాటి సురేష్ బాబు ఈ విందులో పాల్గొన్నారు. విందు ప్రారంభానికి ముందు మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు చౌమహల్లా ప్యాలెస్ – హైదరాబాద్ వారసత్వ సంపద అనే అంశంపై షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. ప్యాలెస్‌ను సందర్శించిన కంటెస్టెంట్లు అక్కడ హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.



# వైసీపీకి సర్కార్ బిగ్ షాక్
## ఆ మున్సిపల్ పీఠాలపై అనూహ్యంగా వేటు



**అమరావతి :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ మున్సిపల్ పీఠాల్ని దాదాపుగా దక్కించు కుంది. వీటిని వారి నుంచి లాక్కునేందుకు ఇప్పటికే తీవ్ర ప్రయత్నాలు చేసి విఫలమైన అధికార కూటమి సర్కార్ ఇవాళ అసాధారణ చర్యలకు దిగింది. వైసీపీకి చెందిన ఓ మున్సిపల్ ఛైర్మన్, మరో కార్పోరేషన్ మేయర్ పై సాంకేతిక కారణాలు చూపుతూ మున్సిపల్ శాఖ వేటు వేసింది.గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ దక్కించుకున్న వాటిలో కడప మేయర్ సీటు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పీఠాలు ఉన్నాయి. కడప మేయర్ గా సురేశ్ బాబు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ గా తురగా కిషోర్ అప్పట్లో ఎన్నికయ్యారు. అయితే వీరిని పదవుల నుంచి తప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వం.. అవన్నీ ఫలించకపోవడంతో ఇప్పుడు సాంకేతిక కారణాలు చూపుతూ వీరిపై వేటు వేసింది. ఈ మేరకు ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది..కడప నగరంలో అభివృద్ధి పనుల్ని తన కుటుంబానికి చెందిన కాంట్రాక్ట్ సంస్థ ఎంఎస్ వర్ధిని కన్ స్ట్రక్షన్స్ కు అప్పగించారనే కారణంతో మేయర్ సురేశ్ బాబుపై మున్సిపల్ శాఖ ఇవాళ వేటు వేసింది.

# గుడ్ న్యూస్.. కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్..

**హైదరాబాద్:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూ స్తున్నాయి.. అలాంటి వారికి తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ.. మెస్సెజ్‌లు కూడా పంపించింది.. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని.. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల (రేషన్ షాపు) నుంచి మే కోటా బియ్యం పొందవచ్చని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్ తో సహా మెస్సెజ్ లు వచ్చాయని.. వారు స్టేటస్ ను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. అలాగే.. దరఖాస్తు చేసుకున్న వారు మీ సేవాలో ఇచ్చిన రిఫరెన్స్ నంబర్ ఆధారంగా స్టేటస్ ను చెక్ చేసుకోవచ్చు..అయితే.. లబ్ధిదారులు రేషన్ కార్డు నెంబర్ ప్రకారంతో అధికారిక వెబ్‌సైట్‌లో తమ



కార్డును నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.. దీనిలో కార్డులోని కుటుంబసభ్యుల పూర్తి వివరాలు కనిపిస్తాయి.. అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ అయిన తర్వాత.. రిఫరెన్స్ నెంబర్ లేదా కొత్త లేదా పాత రేషన్ కార్డు నెంబర్ ను ఎంటర్ చేయాలి.. ఆ తర్వాత మీ జిల్లా పేరును సెలెక్ట్ చేసుకోవాలి.. ఆ తర్వాత సెర్చ్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి.. ఇదిలాఉంటే.. రేషన్ కార్డు స్థితి తెలియకపోతే.. దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక మండల ఆఫీసుల్లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవ చ్చు.కొత్త రేషన్ కార్డు డౌన్‌లోడ్ కోసం, స్థితిని తెలుసుకునేందుకు ఈ లింక్‌ను క్లిక్ చేయండి..అంతేకాకుండా ఏళ్లుగా రేషన్ కార్డులో మార్పులు, చేర్పుల కోసం ఎదురు చూస్తున్న వారికి కూడా కీలక అప్డేట్ ఇచ్చింది.. చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ప్రకారం.. పేర్లను కూడా యాడ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీనికోసం కూడా పైన ఇచ్చిన లింకును క్లిక్ చేయండి.. దీనిలో పాత రేషన్ కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా, కార్డులోని సభ్యుల జాబితాను చూడవచ్చు.. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..కాగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన, గ్రామ సభలు, కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# సౌదీ యువరాజుకు ట్రంప్ విచిత్ర ప్రశ్న

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా సౌదీ అరేబియాలో పర్యటించారు. ఈ సందర్భంగా సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)పై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. రియాద్‌ను ప్రపంచ వ్యాపార కేంద్రంగా మార్చడంలో ఎంబీఎస్ చేసిన కృషిని కొనియాడారు. అయితే, ఈ క్రమంలో ట్రంప్ సంధించిన ఓ విచిత్ర ప్రశ్న ప్రస్తుతం వైరల్‌గా మారింది.రియాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. "మహమ్మద్.. మీరు రాత్రిపూట నిద్ర పోతారా? మీరు ఎలా నిద్రపోతారు? సౌదీని ఎంతో గొప్పగా చేశారు. మాలో ఒకరిలా ఉంటూనే.. ఇంతలా ఎలా అభివృద్ధి చేశారు" అని ప్రశ్నించారు. సౌదీ అభివృ ద్ధి సాధ్యమేనా అని ఎంతోమంది విమర్శకులు సందేహి ంచారని, అయితే ఎంబీఎస్ వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ అభివృద్ధి చేసి చూపించారని ట్రంప్ ప్రశంసించారు. తనకు ఎంబీఎస్ అంటే ఎంతో అభిమానమని కూడా పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలకు సభలో ఉన్నవారు లేచి నిలబడి కరతాళధ్వనులు తెలిపారు.ఈ సమావేశంలోనే సిరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు



ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్‌ల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. సిరియాకు పునర్నిర్మాణం , అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పించడమే దీని వెనుక ఉద్దేశ్యమని తెలిపారు.ట్రంప్ పర్యటన నేపథ్యంలో అమెరికా–సౌదీ అరేబియా మధ్య పలు కీలక ఆర్థిక, ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరాయి. ఇరాన్ అణు కార్యక్రమం, గాజాలో జరుగుతున్న సంఘర్షణ వంటి ప్రాంతీయ అంశాలపై ఎంబీఎస్, ట్రంప్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్థిక, ద్వైపాక్షిక సహకారం, సైనిక రంగాలకు సంబం ధించిన డజనుకు పైగా ఒప్పందాలపై ఇరు దేశాధినేతలు సంతకాలు చేశారు. ఇందులో 600 బిలియన్ డాలర్ల సౌదీ పెట్టుబడి కట్టుబాటు.. దాదాపు 142 బిలియన్ డాలర్ల విలువైన రక్షణ ఒప్పందం ఉన్నట్లు సమాచారం. ఇరాన్ ఒక కొత్త, మెరుగైన మార్గాన్ని ఎంచుకోవాలని ట్రంప్ ఈ సందర్భంగా సూచించారు.ట్రంప్ ఎంబీఎస్‌నుద్దేశించి నిద్ర గురించి అడిగిన ప్రశ్న ఆశ్చర్యం కలిగించినా, సౌదీ అరేబియాను అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయన పడుతున్న అకుంఠిత దీక్షను పరోక్షంగా ప్రశంసించడమే ట్రంప్ ఉద్దేశ్యంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి, ట్రంప్ సౌదీ పర్యటన ఇరు దేశాల సంబంధాలలో కొత్త అధ్యాయానికి తెర తీసిందని చెప్పవచ్చు.

# గులాబీ బాస్ గా కేటీఆర్...తేల్చేసిన హరీష్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ లో కేటీఆర్ ది పెత్తనం అని అందరికీ తెలుసు. ఆయన కేసీఆర్ కుమారుడు. ఇక పదేళ్ళ పాటు సాగిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ హవా మామూలుగా సాగలేదు. ఆయనే వారసుడు అని అనేకసార్లు ప్రత్యక్షంగా పరోక్షంగా సంకేతాలు కూడా ఇచ్చేశారు. ఒకానొక దశలో కేసీఆర్ జాతీయ రాజకీయ రాజకీయాల్లోకి వెళ్ళి కుమారుడిని సీఎం గా చేయాలని అనుకున్నారు అని కూడా ప్రచారం సాగింది. అయితే ఏ కారణం చేతనో సీఎం గా కేటీఆర్ పట్టాభిషేకం ఆగింది. ఈలోగా ఎన్నికలు వచ్చిపడ్డాయి. బీఆర్ఎస్ ఓటమి పాలు అయింది.నిజంగా ఎన్నికలలో బీఆ ఎస్ మూడవసారి గెలిస్తే కచ్చితంగా కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారు అన్న సంగతి గులాబీ పార్టీలో అందరికీ తెలుసు. అయితే బీఆర్ ఎస్ లో కేటీఆర్ కి పోటీ ఎవరు అంటే ఠక్కున వచ్చే జవాబు హరీష్ రావు. ఆ మాటకు వస్తే హరీష్ రావుకే కేటీఆర్ పోటీగా వచ్చారు అని కూడా అంటారు.ఎందుకంటే బీఆర్ఎస్ పూర్వ నామధేయం టీఆర్ ఎస్ గా పుట్టి పురుడుపోసుకున్నపుడు కేసీఆర్ పక్కన ఉన్నది హరీష్ రావు. అప్పటికి కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చేశారు. అతి పెద్ద రిస్క్ చేశారు. సక్సెస్ ఏమిటో తెలియదు. దారి కూడా ఏమీ కనిపించని నేపథ్యం. అలాంటి సందర్భంలో మేనమామ వెంట ఉండి టీఆర్ఎస్ ని భుజాల మీద వేసుకున్నారు. ఉద్యమ పార్టీగా ఎన్నో ఒడుదుడుకులు పార్టీ ఎదుర్కొన్న వేళ అన్నింటినీ భరించి సహించారు.ఇలా గులాబీ పార్టీకి బలమైన పిల్లర్ గా నిలబడ్డారు. ఆ తరువాత కేటీఆర్ కూడా వచ్చి చేరారు. ఇక ఇపుడు చూస్తే గత కొన్నాళ్ళుగా కేటీఆర్ ఆధిపత్యమే పెరిగిపోతోంది.

## రాహుల్.. మీకు ఆ కంపెనీతో
# రహస్య ఒప్పందం ఉందా



**హైదరాబాద్, మే 14:** రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విరుచు కుప డ్డారు. మిస్ వరల్డ్ పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం పేదల ఇళ్లు కూల్చు తున్నారంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ విధానంపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పలు ప్రశ్నలు సంధించారు కేటీఆర్. వరంగల్‌లో కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన... అందాల పోటీల కోసం పేదల ఇళ్లను ధ్వంసం చేయడమే ప్రజాపాలననా అంటూ ఫైర్ అయ్యారు.వరంగల్‌లో దారి వెంట ఇళ్ల ధ్వంసంపై కేటీఆర్ మండిపడ్డారు. కూల్చివేతలకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేటీఆర్.. దీనికి సంబంధించి రాహుల్ గాంధీకి పలు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ప్రభుత్వ అమానవీయ చర్యలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'హలో రాహుల్ గాంధీ, బుల్డోజర్ కంపెనీలతో మీకేమైనా రహస్య ఒప్పందం ఉన్నదా. ప్రతిరోజూ పేదల ఇళ్లతో పాటు వారి జీవితాలపై దాడి చేయడం ఏమిటి. అందాల పోటీల కోసం పేదవారి ఇళ్లను ధ్వంసం చేయడమే ప్రజాపాలననా. రూ.200 కోట్ల ప్రజా సొమ్ము ఖర్చుపెట్టి రాజభవనాల్లో విందులు పెట్టడం ప్రజాపాలనా. పేద ప్రజల జీవితాలు రాక్షస బుల్డోజర్ల కింద నలిగిపోతున్నాయి.

## కర్రెగుట్టలో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాం..
# : కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**ఛత్తీస్‌గఢ్:** నక్సలిజాన్ని అంతం చేయడంలో భాగంగా భద్రతా దళాలు ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట కొండల (కెజిహెచ్) వద్ద నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా అమిత్ షా ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించారు. కఠినమైన వాతావరణం, కఠినమైన భూభాగంలో నిర్వహించిన 21 రోజుల ఆపరేషన్‌లో భద్రతా సిబ్బందిలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని షా పేర్కొన్నారు. సిఆం "పిఎఫ్, ఎస్‌టిఎఫ్, డిఆర్‌జి యూనిట్ల ధైర్యాన్ని ఆయన ప్రశంసించారు.ఒకప్పుడు బలీయమైన నక్సల్స్ కోటగా ఉన్న కర్రెగుట్ట హిల్స్, బెటాలియన్ 1, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (%ణఖ్గూజ%), తెలంగాణ



స్టేట్ కమిటీ సెంట్రల్ రీజినల్ కమాండ్ వంటి ప్రధాన నక్సల్స్ సంస్థలకు ఏకీకృత ప్రధాన కార్యాలయంగా పనిచేసింది. ఈ బృందాలు అధునాతన శిక్షణ, వ్యూహాత్మక ప్రణాళిక, ఆయుధ తయారీ కోసం ఈ స్థలాన్ని ఉపయోగించాయి. ఒకప్పు డు వామపక్ష తీవ్రవాద శక్తిని సూచించే కొండపై భారత త్రివర్ణ పతాకం ఇప్పుడు గర్వంగా ఎగురుతుందని పేర్కొంటూ ఈ ఆపరేషన్ ప్రాముఖ్యతను అమిత్ షా వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిజ్ఞ చేసినట్లుగా మార్చి 31, 2026 నాటికి భారతదేశాన్ని "నక్సల్ రహితం"గా మార్చాలనే ప్రభుత్వ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "నక్సలి జంపై మన భద్రతా దళాలు చారిత్రాత్మక విజయాన్ని సాధించాయి, ధైర్యవంతులైన సిబ్బందిని వారి అసమాన ధైర్యసాహసాలకు నేను అభినంది స్తున్నాను" అని షా తెలిపారు. "మీ పరాక్రమానికి దేశం మొత్తం గర్విస్తోంది." దశాబ్దాల నాటి ఈ తిరుగుబాటుకు వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాటం స్థిరంగా, రాజీపడకుండా ఉంటుందని పౌరులకు హామీ ఇచ్చారు.

## రోడ్డు విస్తరణ పనులు

# నత్త నడక...

### సూచిక బోర్డ్లు లేక ప్రమాదాల బారిన ప్రజలు.. సత్వరమే పరిష్కారం చూపండి... మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..







**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలో నాగారం టు రాంపల్లి వెళ్లే దారిలో రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు గత ఆరు నెలల నుంచి పనులు జరుగుతున్నాయి. కానీ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికీ ఇద్దరు ముగ్గురు చనిపోవడం జరిగింది. ఆ రోడ్డులో కనీసం ఆర్ అండ్ బి వాళ్లు కూడా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రమాదకరమైన రోడ్లకు సూచిక బోడులు, స్టిక్కర్స్ సేఫ్టీ పెట్టాలి. కానీ పెట్టడం లేదు అనీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బిజేపీ నాయకులు చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు మల్కాజిగిరి జిల్లా నుండి నలుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా ఎంపిక

### నాగారం కీసర ప్రెస్ క్లబ్ హర్షం..



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ నాగారం కీసర ప్రెస్ క్లబ్ లోనీ కమిటీ సభ్యులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా నుండి నలుగురు ప్రతినిధులను ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమిoచినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు (ఎం. శివకుమార్, జె. నరేష్ కుమార్, ఎం. సతీష్ కుమార్, ఎం. చిత్తారి రాజు) లను సంస్థలో కీలక పదవులకు నియమించడంపై పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ కి, మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం మా శక్తి మేరకు పనిచేస్తాం. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తాం," అని తెలిపారు."సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పనిచేస్తాం. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందిస్తాం. మా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుంది," అని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దారిదోపిడి కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్...

### తూప్రాన్ ఎస్సై జి.శివానందం



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మూడు రోజుల క్రితం తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో వెళుతున్న మధ్యప్రదేశ్ చెందిన మనీష్ కుమార్ పై దాడి చేసి సెల్ ఫోన్ , నగదు ఎత్తుకెళ్లిన కేసులో మల్లేశం (మేడ్చల్), శ్రీకాంత్ (బొల్లారం), మధు (నేరేడ్మెట్) లను బుధవారం పట్టుకుని రిమాండ్ చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు.

## ఆత్మీయులు,ఆప్తుల మధ్య ఘనంగా బుడ్డ భాగ్యరాజ్ జన్మదిన వేడుకలు

### భాగ్యరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అంచలంచలుగా ఎదుగుతున్న బుడ్డ భాగ్యరాజ్ ఉన్నత స్థానంలో ఉండాలని దేవుడు అతన్ని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్లు డాక్టర్ లయన్ జానకి రాములు తెలిపారు.తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు లో నిరుపేదలకు 12 రకాల నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు.మెదక్, చేగుంట, తూప్రాన్, 8వ వార్డు, గీతారెడ్డి కాలనీ, . జన్మదిన సందర్భంగా పేదవారికి నిత్యవసరకులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. భాగ్యరాజ్ సేవా కార్యక్రమాలలో ముందుంటారని దేవుడే అతన్ని చల్లగా దీవించాలని కోరుతున్నట్లు తెలిపారు.

ఆత్మీయులు, ఆప్తుల ఆశీర్వాదాల మధ్య లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రముఖులు ఫోన్ ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. తూప్రాన్ మున్సిపల్, పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ 8వ వార్డులోని నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. భాగ్యరాజుకు దీనితో అటు ప్రముఖుల దీవెనలు, నిరుపేదల ఆశీర్వాదాలు లభించాయి. మైనంపల్లి హనుమంతరావు ఫోన్లు శుభాకాంక్షలు తెలిపారని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి భాగ్యరాజు కు హృదయ పూర్వక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు భాగ్యరాజ్ చెప్పారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ ఆయురారోగ్యంతో జీవించాలని 41 ఏళ్లు పూర్తి చేసుకొని 42 వ వసంతంలోకి అడుగుతున్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య , చెగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, వడియారం సర్పంచ్ నర్సింలు, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, అర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ హజార్, సమీర్, గరిగె నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శైలజ ఈశ్వరకు ఆంగ్లంలో పీహెచ్డీ



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆంగ్లం, ఇతర భాషల విభాగం పరిశోధక విద్యార్థిని శైలజ ఈశ్వర డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'అనితారావు బాదామి, ఉమా పరమేశ్వరన్ యొక్క ఎంపిక చేసిన నవలల్లో డయాస్పోరిక్ థీమ్ ల అధ్యయనం' అనే అంశంపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న జీఎస్ హెచ్ఎస్ ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. జోసెఫ్ జయకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ ఈశ్వర సిద్ధాంత వ్యాసం ప్రఖ్యాత దక్షిణాసియా-కెనడియన్ రచయితల రచనలలో డయాస్పోరా యొక్క సూక్ష్మ సాంస్కృతిక, మానసిక కోణాలను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం స్థానభ్రంశం, గుర్తింపు, సాంస్కృతిక సంకరత, నోస్టాల్జియా, అంతర్-తరాల సంఘర్షణ వంటి ఇతివృత్తాలతో విమర్శనాత్మకంగా నిమగ్నమై, వలస రాజ్యాల అనంతర, డయాస్పోరిక్ సైద్ధాంతిక చట్రాల ద్వారా తాజా అంతర్దృష్టులను అందిస్తుందన్నారు.డాక్టర్ శైలజ వైవా వోస్ పరీక్షను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి. మురళీ మనోహర్ సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు.

డాక్టర్ శైలజ ఈశ్వర సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలకు మద్దతు ఇస్తూ, పరిశోధక విద్యార్థులు తమ రంగాలను అన్వేషించడానికి, కొత్త వాటిని సృష్టించడానికి, అర్థవంతంగా సహకరించడానికి ఒక శక్తివంతమైన వాతావరణాన్ని గీతం పెంపొందిస్తోందని తెలియజేశారు.

## దోమడుగులో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పవిత్ర కార్యక్రమం భక్తి శ్రద్ధలతో సాగింది.
గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో శాంతి, సామరస్య వాతావరణాన్ని పెంపొందిస్తాయి" అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించనున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజశేఖర్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, వేణు, మాజీ ఎంపిటీసీ గోవర్ధన్ గౌడ్, దేవేందర్ రెడ్డి, సదానంద రెడ్డి, రాజిరెడ్డి, లింగం, అంజిరెడ్డి, బాల్ రెడ్డి, కడాలిమురళి, మంగయ్య, వెంకటేష్, వీరారెడ్డి, స్వేచ్ఛా రెడ్డి, మల్లారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.

## గ్రామదేవతల ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండ లం, వెల్లంకి గ్రామంలో నిర్వహిం చిన శ్రీ మారెమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం, శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ కోటమైసమ్మ, శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన షాప్ ప్రారంభోత్సవం

**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రం లో నీల ఐలయ్య నూతనంగా ఏర్పాటు చేసిన రైతన్న ట్రేడర్స్ షాపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## మూడు నెలలు గడిచినా ముందుకు సాగని పనులు

**హైదరాబాద్:** జల మండలి, జిహెచ్ ఎంసి సమన్వ య లోపంతో మూడు నెలలు గడిచిన ముందుకు సాగని రోడ్డు పనులు. హైద రాబాదు అంబర్పేట నియోజకవర్గం కాచి గూడ లింగంపల్లి ప్రధాన దారిలో ఈ సంవత్సరం ఫిబ్ర వరి నెల 15వ తారీఖున రోడ్డు పనుల శంకుస్థాపన జరిగింది. నేటికీ మూడు నెలలు గడిచింది. రోడ్డు పనులకు తవ్వకాలు జరిపి రోడ్డు వేయకపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందిగా మారింది.

## బిజెపి మండల అధ్యక్షునిగా బండ మధుకర్ రెడ్డి

**రామన్నపేట:** యాదాద్రి భువన గిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మండల బీజేపీ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులం దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి నూతన ఉత్తేజం తీసుకు వస్తామని అలాగే మునుముందు జరగబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతీ గ్రామంలో గెలుపే లక్ష్యంగా పోరాడుతామని తెలియజేయ డం జరిగింది. నూతన మండల కమిటీ సభ్యులు వరుసగా అధ్యక్షుడుగా బండ మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నలుగు రు కంభంపాటి శివరంజన్, వనం సద్గుణ, బట్టె రమేష్, గజ్జెల రాము, ప్రధాన కార్యదర్శులుగా ఇద్దరు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివ కుమార్, కార్యదర్శులుగా నలుగురు గన్నెబోయిన మధు, బందెల సంజీవ, బాతుక నరేష్, రేపాక లింగస్వామి, కోశాధికారిగా గురుకు జ్యోతి & 27 మంది సభ్యులుగా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హైదరాబాద్:** అంబర్పేట నియోజకవర్గం కాచిగూడ డివిజన్లో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ కనే ఉమా రమేష్ యాదవ్. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అధికారులతో కలిసి పాదయాత్ర ద్వారా వీధి వీధి

## అమ్మాయితో అసభ్య వీడియోలు అందుకే పాకిస్తాన్ దౌత్యవేత్త ఎస్కేప్



**బంగ్లాదేశ్:**బంగ్లాదేశ్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్ తీవ్రమైన హనీట్రాప్ వివాదంలో చిక్కుకున్నారు. ఓ బంగ్లాదేశీ యువతితో ఆయనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన పాక్ విదేశాంగ శాఖ ఆయన్ను సెలవుపై వెనక్కి పిలిపించినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.వివాదంలో చిక్కుకున్న అహ్మద్ మరూఫ్ మే 11వ తేదీనే ఢాకా నుంచి దుబాయ్ మీదుగా ఇస్లామాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఆయన సెలవుపై వెళ్లినట్లు పాకిస్థాన్ హైకమిషన్ బంగ్లాదేశ్ విదేశాంగ శాఖకు అధికారికంగా సమాచారం ఇచ్చినా, ఎందుకు వెళ్లారు, ఎంతకాలం సెలవులో ఉంటారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. మరోవైపు, పాక్ విదేశాంగ శాఖ సైతం దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. మరూఫ్ స్థానంలో పాక్ డిప్యూటీ హైకమిషనర్ ఆసిఫ్ తాత్కాలికంగా హైకమిషనర్ బాధ్యతలు చేపట్టారు.–అసలేం జరిగింది?ఇటీవల కాలంలో సయ్యద్ అహ్మద్ మరూఫ్‌కు సంబంధించిన కొన్ని సన్నిహిత వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఓ బంగ్లాదేశీ యువతితో ఆయన అసభ్యకరంగా ఉన్న దృశ్యాలు అందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటకు రావడంతో ఆయన హనీట్రాప్‌లో చిక్కుకున్నారనే ప్రచారం బలంగా జరుగుతోంది. పాక్ దౌత్యవేత్తగా ఉన్న మరూఫ్ ఏదైనా సున్నితమైన నిఘా సమాచారాన్ని ఆ యువతితో పంచుకుని ఉంటారనే తీవ్ర అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.–పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిభారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇతర దేశాల సాయం కోసం పాకిస్థాన్ ప్రయత్నిస్తున్న కీలక సమయంలో ఇలాంటి ఘటనలు ఆ దేశ ప్రతిష్టను మరింత దెబ్బతీస్తున్నాయి. ఇప్పటికే, గూఢచర్య ఆరోపణలపై దిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారి ఒకరిని భారత్ బహిష్కరించి, అవాంఛిత వ్యక్తి (పర్సనా నాన్‌గ్రేటా)గా ప్రకటించి దేశం విడిచి వెళ్లాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో తమ హైకమిషనర్ హనీట్రాప్ వివాదంలో చిక్కుకోవడం పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారింది. ఈ మొత్తం వ్యవహారంపై పాకిస్థాన్ అంతర్గతంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## గోదావరి నది కాలుష్యం ప్రాణాలకు ప్రమాదం



**గోదావరి:**భారతదేశంలో రెండో అతిపెద్ద నది,దక్షిణ భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాలకు జీవనాడి అయిన గోదావరి నది కాలుష్యం బారిన పడుతోంది.ఈ ప్రభావం తెలంగాణలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనం పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు నదిలోకి చేరి జలచరాల జీవనానికి మరియు మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించింది.తెలంగాణలో ఆందోళనకర స్థాయికి కాలుష్యంతెలంగాణలోని గోదావరి తీర ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్,ఖమ్మం జిల్లాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంది. ఈ ప్రాంతాల్లోని కర్మాగారాలు, ప్రభుత్వ రంగ సంస్థలు శుద్ధి చేయని వ్యర్థాలను నేరుగా నదిలోకి విడుదల చేస్తున్నాయి.ఇది బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను పెంచుతోంది. భద్రాచలంలో ఈ కాలుష్య సమస్య స్పష్టంగా కనిపిస్తోంది.ఇక్కడ రసాయన మరియు మురుగునీటి కాలుష్యం కారణంగా నది నీరు తరచుగా నల్లగా మారి దుర్వాసన వస్తోంది.పట్టణీకరణ మరియు నదీతీరాలను ఆక్రమించడం కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి.నది పరీవాహక ప్రాంతమంతా అటవీ నిర్మూలన జరగడం కూడా దీనికి తోడైంది. దీని ప్రధాన ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. భారీగా పేరుకుపోయిన పూడిక మరియు నీటి నాణ్యత తగ్గడం జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నదిపై ఆధారపడి జీవిస్తున్న అనేక గ్రామాల ప్రజలు చర్మ సంబంధిత వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు పెరిగాయని చెబుతున్నారు.కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం పటిష్టంగా లేకపోవడంతో అవి యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయి. పదేపదే హెచ్చరికలు చేసినప్పటికీ, అవి చట్టవిరుద్ధంగా వ్యర్థాలను నదిలోకి విడుదల చేయడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

మహారాష్ట్రలో సేంద్రీయ వ్యర్థాలు, భారీ లోహాల కాలుష్యంనది ఎగువ భాగంలో ఉన్న మహారాష్ట్రలో, నాసిక్ నుండి పైఠాన్ వరకు సుమారు 300 కిలోమీటర్ల మేర ఇటీవల జరిగిన అంచనాలలో అత్యధిక స్థాయి సేంద్రీయ కాలుష్యం నమోదైంది.

## కాంగ్రెస్ ఇంచార్జ్ హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే సోదరుడు అరెస్ట్



**అనంతపురం** :కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్, ఎమ్మార్పీఎస్ రాయల సీమ అధ్య క్షుడు... లక్ష్మీనారాయణ దారుణ హత్య వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ శివారులో రైల్వే బ్రిడ్జి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. గుంతకల్ నుంచి చిప్పగిరికి లక్ష్మీనారాయణ వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను హత్య చేశారు. మొదట లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనాన్ని టిప్పర్‌తో ఢీ కొట్టి.. ఆ తర్వాత కారులో చిక్కుకున్న వారిపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.అయితే తీవ్రగాయాలైన లక్ష్మీనారాయణను వెంటనే ఆస్పత్రికి తరలించినా.. అప్పటికే ఆయన చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. అంతే కాకుండా ఈ ఘటనలో జరిగేటప్పుడు కారులో ఉన్న ఆయన కుమారుడు కూడా తీవ్రంగా గాయపడ్డారు. గత నెల 27వ తేదీన ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు. అయితే వారిలో మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ కూడా అరెస్ట్ కావడం హాట్ టాపిక్ గా మారింది.లక్ష్మీనారాయణ హత్యకేసులో గుంతకల్ కి చెందిన గౌసియా అనే మహిళతోపాటు మరికొందరిని ఇప్పటికే అరెస్ట్ చేశారు పోలీసులు. గౌసియా ఇచ్చిన సమాచారంతోనే గుమ్మనూరు నారాయణను కూడా అరెస్ట్ చేశారు. హత్యకు వాడిన టిప్పర్ కొనుగోలుకు నారాయణ రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేసినట్టు అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా తెలిపారు. అంతే కాకుండా హత్య జరిగిన తర్వాత కూడా మరో లక్ష రూపాయలు ఇచ్చారని వివరించారు.ఈ క్రమం లోనే ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్టు స్పష్టం చేశారు. అలానే గుమ్మనూరు నారాయణ ఇంట్లో సీసీ టీవీ ఫుటేజీని సైతం స్వాధీనం చేసుకున్నారు. దీంతో గుమ్మనూరు జయరాంపై సైతం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో తనపై, తన తమ్ముడిపై వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయాలని.. తప్పు ఉంటే సరిదిద్దుకుంటా కానీ లేదంటే తాటతీస్తా అంటూ మీడియా ప్రతినిధులు హెచ్చరించారు. రైలు పట్టాలపై పడుకోబెడతానని వారిని ఆయన హెచ్చరించారు. దాంతో అప్పుడు ఆ వ్యాఖ్యలు వైరల్ కావడంతో టీడీపీ అదిష్టానం సైతం సీరియస్ అయ్యింది.

## హైడ్రా అధికారుల తీరుతో ఇళ్లలోకి నీళ్లు..




**హైదరాబాద్:** నల్లచెరువు సుందరీకరణ పేరుతో మందస్తు ప్రణాళిక లేకుండా చేస్తున్న పనులతోనే వరదనీరు ఇళ్లలోకి చేరుకుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావుతో కలిసి నల్లచెరువుకు అనుకుని ఉన్న కాలనీల్లో పర్యటించారు. అకాల వర్షంతో ఇళ్లలోకి నీరు చేరుకుందని కాలనీవాసులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైడ్రా అధికారుల తీరుతోనే ఇళ్లలోకి నీరు చేరుతుందన్నారు. చెరువులో మట్టి పోయడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైందన్నారు. వెంటనే జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యరావు, శ్రీకర్‌రావు, నాగరాజు, శంకర్‌రెడ్డి విశాల్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.నిరంతరం ప్రజల సమస్యలపై గళమెత్తుతున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతరావు, బీజేపీ కార్యవర సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఉరుకునేది లేదన్నారు.

## భారత్‌ను సొంతిల్లుగా భావించిన రష్యన్ మహిళ జవాన్ల త్యాగానికి సెల్యూట్



**న్యూఢిల్లీ** :భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నడుమ, ఒక రష్యన్ మహిళ చేసిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. హర్యానాలోని గురుగ్రామ్‌లో నివసిస్తున్న రష్యన్ మహిళ పోలినా అగర్వాల్ భారత సైన్యం పట్ల తనకున్న కృతజ్ఞతను వ్యక్తం చేశారు. భారత్‌ను తన సొంత ఇల్లుగా అభివర్ణించారు. ఆమె ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా అది క్షణాల్లో లక్షలాది మంది హృదయాలను తాకింది.పోలినా అగర్వాల్ భారతీయ జవాన్ల ధైర్యాన్ని, దేశ రక్షణ పట్ల వారి అంకితభావాన్ని ఎంతగానో ప్రశంసించారు. తన భావోద్వేగపూరిత సందేశంలో ఆమె ఇలా అన్నారు, "భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వార్తలు విన్న వెంటనే నా రష్యన్ బామ్మ నన్ను వెంటనే ఇంటికి తిరిగి రమ్మని చెప్పింది. దానికి నేను సమాధానమిచ్చాను, ఏ ఇల్లు? నేను ఇప్పుడే భారతదేశంలో నా ఇంట్లోనే ఉన్నాను." అని తెలిపారట.ఆమె ఇంకా మాట్లాడుతూ.. "భారతీయ సైన్యం వద్ద అత్యాధునిక ఆయుధాలు, రక్షణ వ్యవస్థలు ఉన్నాయి, వాటిని స్వయంగా రష్యానే సరఫరా చేసింది. దేశంలోకి చొరబడటానికి ప్రయత్నించే డ్రోన్‌లు, జెట్‌లు లేదా ఏదైనా ఎగిరే వస్తువులను ఎదుర్కొనే అంత ఇవి చాలా శక్తివంతమైనవి" అని అన్నారు.భారతీయ సైనికుల నిస్వార్థ సేవను కూడా ఆమె కొనియాడారు. "వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశాన్ని కాపాడుతున్నారు కాబట్టే మనం రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నాం. సరిహద్దుల్లో ఏమి జరుగుతుందో మనకు తెలియదు కూడా" అని పోలినా అగర్వాల్ అన్నారు.భారతీయ సైనికుల అంకితభావానికి తాను ఎంతో రుణపడి ఉన్నానన్నారు. ఆమె వీడియోను లక్షన్నర మందికి పైగా వీక్షించగా, ఆమె హృదయానికి హత్తుకునే సందేశానికి నెటిజన్లు ఫిదా అయ్యారు. ఈ వీడియోపై నెటిజన్లు తమ స్పందనలను తెలియజేస్తున్నారు. ఒక యూజర్ కామెంట్ చేస్తూ.. "మా ధైర్యవంతులైన జవాన్లకు వందనం" అని అన్నారు. మరొక యూజర్, "మరో దేశానికి చెందిన వ్యక్తి మన సాయుధ బలగాల పట్ల ఇంత ప్రేమ, రాశారు.

## ఆకాశంలో లవ్ మెసేజ్లు డ్రోన్‌లతో పెళ్లిళ్లు యూఏఈలో కొత్త ట్రెండ్



**దుబాయ్** :డ్రోన్‌లంటే ఎవరికైనా వెంటనే గుర్తుకు వచ్చేది యుద్ధభూమి లేదా సీక్రెట్ మిషన్లే. కానీ, ఇప్పుడు ఈ డ్రోన్‌లు పెళ్లిళ్ల అలంకరణలో భాగమవుతున్నాయి. ఆయుధాలు మోసే డ్రోన్లు ఇప్పుడు పెళ్లి వేడుకల్లో లవ్ మెసేజ్లు పంపుతున్నాయి. ముఖ్యంగా యూఏఈ వంటి దేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగులకు విపరీతమైన క్రేజ్ ఉండడంతో ఆకాశంలో గుండె ఆకారాలు, జంటల పేర్లు రాసే డ్రోన్ షోలు విరివిగా ఉపయోగిస్తున్నారు.గత వారం దుబాయ్‌లో జరిగిన ఒక పెళ్లిలో అతిథులు ఇలాంటి దృశ్యాన్నే చూశారు. రాత్రి చీకటిలో 200 డ్రోన్‌లు ఒకేసారి ఎగిరి, పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు పేర్లు రాసిన ఒక పెద్ద లవ్ షేప్ క్రియేట్ చేశాయి. ఈ దృశ్యం పెళ్లిళ్లలో డ్రోన్ షోలు కేవలం ఎక్స్ ట్రా అట్రాక్షన్ కాదని, మెయిన్ అట్రాక్షన్ గా మారిపోయాయని స్పష్టం చేసింది. కార్పొరేట్ ఈవెంట్లు కాదు.. పెళ్లిళ్లలోనూ డ్రోన్ షోల హవా!ఇంతకు ముందు డ్రోన్ షోలను పెద్ద ప్రభుత్వ లేదా కార్పొరేట్ ఈవెంట్లలో మాత్రమే ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు జంటలు కూడా తమ పెళ్లిని స్పెషల్ గా ఎప్పటికీ గుర్తుండి పోయే విధంగా వీటిని ఎంచుకుంటున్నారు. తమ పెళ్లిలో ఇది ఒక హైలైటెడ్ మూమెంట్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. బాటిల్‌ల్యాబ్ డైనమిక్స్ సహ వ్యవస్థాపకురాలు, ఎండి సరితా అహ్లావత్ మాట్లాడుతూ.. తమ కంపెనీ భారతదేశంలోని వివిధ నగరాల్లో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ వెడ్డింగ్ డ్రోన్ షోలు నిర్వహించిందని తెలిపారు. ఇప్పుడు ఈ డిమాండ్ యూఏఈలోని డెస్టినేషన్ వెడ్డింగ్ స్పాట్‌లైన దుబాయ్, అబుధాబిలో కూడా వేగంగా పెరుగుతోంది.అంబానీ పెళ్లితో పెరిగిన క్రేజ్‌సరితా కంపెనీ అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీ-వెడ్డింగ్‌లో 5500 డ్రోన్‌లతో షో నిర్వహించిన తర్వాత ఈ ట్రెండ్‌కు ఊపునిచ్చింది. అది భారతదేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో , ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అప్పటి నుంచి ప్రజలు తమ పెళ్లిల్లో దీన్ని చేర్చడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు.ధర, అనుమతులే అడ్డంకిఅయితే, ఈ ట్రెండ్ ఇంకా అందరికీ అందుబాటులో లేదు. దుబాయ్ వెడ్డింగ్ ఇండస్ట్రీ నిపుణురాలు రియాన్నన్ డౌనీ-హర్ప్ మాట్లాడుతూ.. డ్రోన్ షో ఇప్పటికీ ఖరీదైన వ్యవహారం అని అన్నారు. అంతేకాకుండా యూఏఈలో దీనిని నిర్వహించడానికి ప్రత్యేక అనుమతులు, భద్రతా అనుమతులు, నిపుణులైన ఆపరేటర్లు అవసరం. బాటిల్‌ల్యాబ్ డైనమిక్స్ ఇప్పుడు చిన్న స్థాయిలో కూడా డ్రోన్ షోలను అందుబాటులోకి తెస్తోంది. 300-400 డ్రోన్‌లతో చేసే షో కూడా చాలా అందంగా ఉంటుందని సమాచారం. దీని ఖర్చు ఇప్పుడు ఖరీదైన బాణసంచా లేదా హై-ఎండ్ పెర్ఫార్మెన్స్‌తో సమానంగా ఉంది. అంటే ఇకపై ఇది కేవలం బిలియనీర్లకు మాత్రమే పరిమితం కాదు.. డ్రోన్ షో కామన్ పీపుల్ పెళ్లిలో కూడా సాధారణంగా అయిపోయాయి. టెక్నాలజీతో భావోద్వేగాలను జోడించే ఈ ట్రెండ్ యూఏఈలో బాగా ప్రాచుర్యం పొందుతోంది.

## పాక్ కు షాక్ బలూచిస్తాన్ ఇక స్వతంత్ర రాజ్యం




**న్యూఢిల్లీ** :ఊహించిన పరిణామం చోటుచేసుకుంది. పాకిస్తాన్ ఎప్పటి నుంచో భయపడినది నిజమైంది. బలూచిస్తాన్ స్వతంత్ర దేశం గా అవతరించింది. బలూచిస్తాన్ సైన్యం ఈ మేరకు ఒక కీలక ప్రకటన విడుదల చేసింది.దశాబ్దాలుగా బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా చూడాలని అక్కడి తిరుగుబాటు దళాలు అవిశ్రాంతంగా పోరాడుతున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వానికి నిద్రలేని రాత్రులు గడిపేలా చేశాయి. తమ పోరాటంతో పాకిస్తాన్ సైన్యానికి కంటిమీద కునుకు లేకుండా చేశాయి. బలూచిస్తాన్ దళాల నుంచి తమను కాపాడుకోవడానికి పాకిస్తాన్ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ, ఆ దళాలు మాత్రం వెనకడుగు వేయలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలించాయి. అత్యాధునిక ఆయుధాలతో దాడులు చేస్తూ పాకిస్తాన్ సైన్యానికి నరకం చూపించాయి.ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలను అవకాశంగా తీసుకున్న బలూచిస్తాన్ తిరుగుబాటు దళాలు, పాకిస్తాన్ సైన్యంపై మరింతగా విరుచుకుపడ్డాయి. వందలాది మంది పాకిస్తాన్ సైనికులను మట్టుబెట్టి తమ సత్తా చాటాయి. ఇతర దేశాల మద్దతుతో పాకిస్తాన్‌కు కష్టాలు తెచ్చిపెట్టాయి. దీంతో పాకిస్తాన్ తన సైన్యాన్ని వెనక్కి పిలిపించుకోక తప్పలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగా అవతరించింది. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించడంతో బలూచిస్తాన్ దళాలు సంబరాలు చేసుకుంటున్నాయి.

బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన:"ఇది ఎన్నో సంవత్సరాల పోరాటం. లెక్కలేనన్ని త్యాగాల ఫలితంగా వచ్చిన గుర్తింపు ఇది. మేము సాధించిన స్వేచ్ఛ అమూల్యమైనది. ఈ స్వాతంత్ర్యం మాటల్లో వర్ణించలేనిది. ఇది మా యోధుల త్యాగాల ఫలితం. నిస్సందేహంగా మేము మమ్మల్ని గొప్పగా పాలించుకుంటాం. అద్భుతంగా అభివృద్ధి చేసుకుంటాం. ప్రపంచం మమ్మల్ని ఆశ్చర్యంగా చూసేలా అడుగులు వేస్తాం" అని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది.పాకిస్తాన్ నుంచి విడిపోయి తాము స్వతంత్ర దేశంగా ఏర్పడ్డామని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ స్పష్టం చేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. అంతేకాకుండా, క్వెట్టా నగరంలో కొత్త పార్లమెంట్ భవనం యొక్క ఫోటోలను, జాతీయ చిహ్నాన్ని, జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విడుదల చేసింది. భారత్తో సహా ఇతర దేశాలలో తమ రాయబార కార్యాలయాలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు వెల్లడించింది. పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం కోసం తాము ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామని, ఆ పోరాటం ఇప్పుడు నిజమైన రూపం దాల్చిందని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేర్కొంది. "ఇది మా పోరాటానికి దక్కిన విజయం. మా త్యాగాలకు లభించిన గౌరవం. ఇదంతా ఇప్పుడు నిజంగా జరుగుతోంది. ఇంతకంటే గొప్ప ఆనందం మరొకటి ఉండదు" అని బలూచిస్తాన్ ఆర్మీ భావిస్తోంది.

## సీజేఐ గా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణం..



**న్యూఢిల్లీ** :భారత సర్వోన్నత న్యాయస్థానం 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ మహోన్నత ఘట్టానికి ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు , హైకోర్టుల న్యాయమూర్తులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నూతన సీజేఐకి అభినందనలు తెలిపారు. జస్టిస్ బీఆర్ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తి పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అలాగే, ఆయన మొదటి బౌద్ధ ప్రధాన న్యాయమూర్తి కూడా. ఆయన నియామకం భారత న్యాయవ్యవస్థలో సమ్మిళితత్వాన్ని ప్రతిబింబిస్తుంది.– సుదీర్ఘ అనుభవం కలిగిన న్యాయమూర్తి:

1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్, 1985 మార్చి 16న న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. బాంబే హైకోర్టులో ప్రాక్టీస్ చేసిన ఆయన, రాజ్యాంగ, పరిపాలన చట్టాలు, సివిల్, క్రిమినల్ చట్టాలు వంటి పలు రంగాల్లో నైపుణ్యం సాధించారు. నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లు, అమరావతి విశ్వవిద్యాలయం వంటి అనేక సంస్థలకు ఆయన స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు.2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్, 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. బాంబే హైకోర్టులోని ముంబై ప్రధాన ధర్మాసనంతోపాటు, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ బెంచ్‌లలో ఆయన సేవలందించారు.– సుప్రీంకోర్టులో కీలక పాత్ర:2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ గవాయ్, గత ఆరేళ్లలో అనేక కీలక కేసులను విచారించిన ధర్మాసనాల్లో భాగమయ్యారు. సుమారు 700 ధర్మాసనాల్లో పాలుపంచుకున్న ఆయన, రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా పలు చారిత్రాత్మక తీర్పులను వెలువరించారు.

– ముఖ్యమైన తీర్పులలో భాగస్వామ్యం:జస్టిస్ గవాయ్ భాగస్వామ్యం వహించిన కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇవీ

ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం.ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని కొట్టివేసిన ధర్మాసనం. 2016 పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన ధర్మాసనం."బుల్డోజర్ జస్టిస్"పై కీలక వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం.

షెడ్యూల్డ్ కులాల ఉప-వర్గీకరణకు సంబంధించిన తీర్పు.ఈ తీర్పులు దేశ న్యాయవ్యవస్థపై – సామాజిక అంశాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి.– ఆరు నెలల పదవీకాలం:జస్టిస్ బీఆర్ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా సుమారు ఆరు నెలల పాటు కొనసాగుతారు. ఆయన 2025 నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. ఈ స్వల్ప పదవీకాలంలో ఆయన న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న పెండింగ్ కేసుల సమస్యతోపాటు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించే అవకాశం ఉంది.–గొప్ప వారసత్వం: జస్టిస్ గవాయ్ తండ్రి, దివంగత ఆర్.ఎస్. గవాయ్, ప్రముఖ అంబేద్కర్ అనుచరుడు.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (గవాయ్) నాయకుడు. ఆయన బీహార్, కేరళ , సిక్కిం రాష్ట్రాలకు గవర్నర్‌గా కూడా సేవలందించారు. జస్టిస్ గవాయ్ తన తండ్రి, డాక్టర్ బీఆర్ సమానత్వం కోసం కట్టుబడి ఉన్నారు.

## పాకిస్థాన్‌లో హిందూ మహిళ సంచలనం ప్రస్తుతం అంతా ఆమెకు సెల్యూట్ చేస్తున్నారు



**న్యూఢిల్లీ** :పాకిస్థాన్‌కు చెందిన ఒక హిందూ మహిళ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌కు చెందిన కషిష్ చౌదరి బలూచిస్తాన్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియామకం అయ్యాయి. కేవలం 25 ఏళ్ల వయస్సులో కషిష్, అల్లకల్లోలమైన ప్రావిన్స్‌లో ఇంత పెద్ద బాధ్యతను స్వీకరించిన పాకిస్థానీ హిందువుల మైనారిటీ కమ్యూనిటీకి చెందిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు.

చాగై జిల్లాలోని నోష్కి పట్టణానికి చెందిన కషిష్ ఈ ఘనత సాధించి చరిత్ర పుటల్లోకి ఎక్కారు. ఆమె బలూచిస్తాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు. దేశంలోని మైనారిటీ కమ్యూనిటీలకు ఆశాకిరణం కూడా. ఆమె ఈ విజయం సాధించిన తర్వాత ప్రతి ఒక్కరూ ఆమెను అభినందిస్తున్నారు.సమా న్యూస్‌తో ఆమె మాట్లాడుతూ.. కషిష్ చౌదరి ఈ విజయాన్ని సాధించడానికి తాను మూడు సంవత్సరాలు అవిరామంగా చదవాల్సి వచ్చిందని, ప్రతిరోజూ కనీసం ఎనిమిది గంటలు ప్రిపేర్ అయ్యేదానినని చెప్పారు. "క్రమశిక్షణ, సమాజానికి సహకరించాలనే కోరిక ఈ ప్రయాణంలో నన్ను ముందుకు నడిపించాయి" అని ఆమె చెప్పుకొచ్చారు.కషిష్ చౌదరి తండ్రి గిరిధారి లాల్ మీడియా ముందు తన కుమార్తె గురించి గర్వంగా మాట్లాడారు. "నా కుమార్తె తన కృషి, నిబద్ధత కారణంగా అసిస్టెంట్ కమిషనర్‌గా ఎదిగినందుకు నేను చాలా గర్వపడుతున్నాను" అని ఆమె తండ్రి అన్నారు.

కషిష్ చౌదరి, ఆమె తండ్రి క్వెట్టాలో బలూచిస్తాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీని కలిశారు. అక్కడ కషిష్ మహిళలు, మైనారిటీల సాధికారత, ప్రావిన్స్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. కషిష్ దేశానికి, బలూచిస్తాన్‌కు గర్వకారణమని సీఎం బుగ్తీ అన్నారు. పీటీఐ ప్రకారం.. పాకిస్తాన్ లో పురుషాధిక్య ప్రాంతాలలో అనేక అడ్డంకులను అధిగమించి విజయం మహిళల్లో కషిష్ ఒకరు.

# అట్టారి-వాఘా సరిహద్దు వద్ద కంటతడి పెట్టించే దృశ్యం

**న్యూఢిల్లీ :**గత నెల 23వ తేదీన పొరపాటున అంతర్జాతీయ సరిహద్దు దాటి పాకిస్తాన్ రేంజర్ల చేతికి చిక్కిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) కానిస్టేబుల్ పూర్ణం కుమార్ షా ఎట్టకేలకు స్వదేశానికి తిరిగి వచ్చారు. బుధవారం ఉదయం అట్టారి-వాఘా సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ అధికారులు ఆయనను క్షేమంగా స్వీకరించారు. ఈ పరిణామం నెల రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర దించింది. బీఎస్ఎఫ్ ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాకిస్థాన్ రేంజర్స్‌తో క్రమం తప్పకుండా నిర్వహించిన ఫ్లాగ్ మీటింగ్‌లు, ఇతర దౌత్యపరమైన కమ్యూనికేషన్ ఛానెళ్ల ద్వారా బీఎస్ఎఫ్ చేసిన అవిశ్రాంత ప్రయత్నాలే పూర్ణం కుమార్ షా తిరిగి రావడానికి కారణమయ్యాయని స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రక్రియ ఎంత క్లిష్టంగా సాగిందో ఊహించడం కష్టమే.పూర్ణం కుమార్ షా తండ్రి భోలా నాథ్ షా, తన కుమారుడు తిరిగి వస్తున్నాడనే సమాచారం అందుకున్న తర్వాత భావోద్వేగానికి గురయ్యారు. “నిన్న రాత్రి కొంతమంది సీనియర్ అధికారులు మాకు ఫోన్ చేసి ఈ శుభవార్త చెప్పారు. అతను విడుదల కాబోతున్నాడని తెలిపారు. అయితే, మాకు ఇంకా అధికారికంగా లిఖితపూర్వక సమాచారం అందాల్సి ఉంది” అని ఆయన అన్నారు. కుమారుడు క్షేమంగా తిరిగి వస్తున్నాడనే వార్త ఆయనకు ఎంతో ఊరటనిచ్చింది. ఈ ఘటన ఏప్రిల్ 23న



జరిగింది. పూర్ణం కుమార్ షా పంజాబ్‌లోని ఇండో-పాకిస్తాన్ సరిహద్దులోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో విధులు నిర్వహిస్తుండగా, సరిహద్దు సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న భారతీయ రైతులకు సహాయం చేస్తుండగా అనుకోకుండా పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లారు. అప్రమత్తమైన పాకిస్థాన్ రేంజర్స్ వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన జరిగిన తొలినాళ్లలో, సరిహద్దులో ఉన్న పాకిస్థాన్ రేంజర్స్ అధికారులు బీఎస్ఎఫ్ అధికారులతో ఫ్లాగ్ మీటింగ్‌లకు హాజరయ్యారు. అయితే, సరిహద్దులోని వివిధ ప్రాంతాల్లో ఇరు దేశాల సైనికుల మధ్య కాల్పులు చోటుచేసుకోవడంతో, అన్ని స్థాయిల్లో కమ్యూనికేషన్ పూర్తిగా కట్ అయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా బీఎస్ఎఫ్ తన ప్రయత్నాలను విరమించకుండా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉంది.పూర్ణం కుమార్ షా పశ్చిమ బెంగాల్‌లోని హూగ్లీకి చెందినవారు. ఆయన ఏప్రిల్ 10 నుంచి ఇండో-పంజాబ్ సరిహద్దులో ఒక ప్రత్యేక బృందంతో విధులు నిర్వహిస్తున్నారు. సరిహద్దు దాటిన సమయంలో ఆయన తన అధికారిక యూనిఫామ్‌లో ఉన్నారు. ఇది కూడా ఆయన పొరపాటున సరిహద్దు దాటారనడానికి ఒక కారణం కావచ్చు. ఈ ఘటన రెండు దేశాల మధ్య నెలకొన్న సున్నితమైన సంబంధాలను మరోసారి గుర్తు చేసింది. సరిహద్దుల్లో పొరపాటున జరిగే ఇలాంటి ఘటనలు ఒక్కోసారి తీవ్రమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉంటుంది. అయితే, ఈ విషయంలో ఇరు దేశాల సరిహద్దు భద్రతా దళాలు సంయమనం పాటించడం, దౌత్యపరమైన మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం సాను కూల పరిణామం.ఖపూర్ణం కుమార్ షా తిరిగి రావడం భారత ప్రభుత్వం, బీఎస్ఎఫ్ నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా చూడవచ్చు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇరు దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. సరిహద్దు నిర్వహణలో మరింత జాగ్రత్తలు తీసుకోవడం, నివారించవచ్చు.

# భగవద్గీతపై ఒట్టేసి.. కెనడా విదేశాంగమంత్రిగా అనితా ఆనంద్ ప్రమాణం



**కెనడా:**కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో లిబరల్ పార్టీ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో భారత సంతతికి చెందిన ఎంపీ అనితా ఆనంద్ కెనడా విదేశాంగ మంత్రిగా నియమితుల య్యారు. నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మార్క్ కార్నీ తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించి, కీలకమైన విదేశాంగ వ్యవహారాల పోర్ట్‌ఫోలియోను అనితా ఆనంద్‌కు అప్పగించారు. గతంలో కెనడా రక్షణ మంత్రిగా పనిచేసిన ఆనంద్, పవిత్ర హిందూ గ్రంథమైన భగవద్గీతపై చేయిపెట్టి ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. కెనడా విదేశాంగ మంత్రి పదవిని చేపట్టిన తొలి హిందూ మహిళగా ఆమె నిలిచారు. ఈమె స్థానంలో గతంలో విదేశాంగ మంత్రిగా ఉన్న మెలోనీ జోలీ పరిశ్రమల పోర్ట్‌ఫోలియోకు మారారు.అనితా ఆనంద్ 1967 మే 20న నోవా స్కోటియాలోని కెంట్‌విల్లేలో జన్మించారు. ఆమె వయసు 57 సంవత్సరాలు. ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ వైద్యులే, వారు 1960ల ప్రారంభంలో భారతదేశం నుండి కెనడాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి, సుందరం వివేక్ ఆనంద్, తమిళనాడుకు చెందిన జనరల్ సర్జన్, తల్లి సరోజ్ దౌలత్‌రామ్ పంజాబ్‌కు చెందిన అనస్థీషియాలజిస్ట్. అనిత వారి ముగ్గురు కుమార్తెలలో పెద్దదిబీ ఆమె సోదరీమణులు గీత , సోనియా.అనితా ఆనంద్ అత్యంత విద్యావంతురాలు. న్యాయశాస్త్రంలో బలమైన అకడమిక్ నేపథ్యం కలిగి ఉంది. ఆమె డల్హౌసీ విశ్వవిద్యాలయం, టొరంటో విశ్వవిద్యాలయం , ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో సహ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించింది. రాజకీయాల్లోకి రాకముందు, ఆమె యేల్ , టొరంటో విశ్వవిద్యాలయం వంటి వాటిలో లా ప్రొఫె సర్‌గా విశిష్ట వృత్తిని కలిగి ఉంది, ఆర్థిక మార్కెట్ల నియంత్రణ, కార్పొరేట్ గవర్నె న్స్‌లో ప్రత్యేకత సాధించింది. ఆమె ఆర్థిక నియంత్రణ, కార్పొ ్రేట్ గవర్నెన్స్‌లో నిపుణురాలు కూడా.ఆమె కెనడియన్ న్యాయవాది, వ్యాపారవేత్త అయిన జాన్ నోల్టన్‌ను వివాహం చేసుకుంది. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు.

రాజకీయ ప్రస్థానం:అనితా ఆనంద్ 2019లో రాజకీయాల్లోకి ప్రవేశించి, అంటారియోలోని ఓక్విల్లే నియోజకవర్గం నుండి లిబరల్ పార్టీ అభ్యర్థిగా ఫెడరల్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఎన్నికైన వెంటనే, అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆమెను క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. 2019 నుండి 2021 వరకు, ఆమె ప్రజా సేవల , సేకరణల మంత్రిగా పనిచేశారు, కోవిడ్-19 మహమ్మారి సమయంలో కెనడాకు వ్యాక్సిన్లు , వ్యక్తిగత రక్షణ పరికరాల సేకరణలో కీలక పాత్ర పోషించారు. ఆ తరువాత, ఆమె రెండేళ్లపాటు జాతీయ రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. రక్షణ మంత్రిగా, ఆమె ఉక్రెయిన్‌కు ఆర్థిక , సైనిక సహాయం అందించడంలో, అలాగే కెనడియన్ సాయుధ దళాలలో సాంస్కృతిక సమస్యలు , లైంగిక దుష్ప్రవర్తనను పరిష్కరించడానికి గణనీయమైన సంస్కరణలను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు, దీనికి గాను ఆమె విస్తృత ప్రశంసలు.. అనేక పురస్కారాలు అందుకున్నారు. 2023 మధ్యలో, ఆమెను ట్రెజరీ బోర్డుకు మార్చారు. అయితే, సెప్టెంబర్ 2024లో, ఆమె రవాణా ,అంతర్గత వాణిజ్య మంత్రిగా నియమితులయ్యారు.ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేసినప్పుడు, లిబరల్ పార్టీ నాయకత్వ రేసులో అనితా ఆనంద్ పేరు కూడా వినిపించింది. అయితే, ఆ తరువాత ఆమె తాను ప్రధాని పదవికి పోటీ చేయడం లేదని ప్రకటించారు.విదేశాంగ మంత్రిగా ఆమె నియామకం, ఇటీవల కొంత ప్రతిష్టంభన ఏర్పడిన భారతదేశం - కెనడా మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక సానుకూల చర్యగా చాలామంది భావిస్తున్నారు. ఆమె భారతీయ వారసత్వం, వివిధ మంత్రిత్వ శాఖలలో ఆమె గత అనుభవం కెనడా విదేశాంగ విధానానికి కొత్త దృక్పథాన్ని తీసుకువస్తాయని ఆశిస్తున్నారు

# ఎమ్మెల్సీలు పోయినా వైసీపీ బేఫికర్

**అమరావతి :**ఏ రాజకీయ పార్టీకైనా తమ పార్టీ నుంచి సాధారణ కార్యకర్త వెళ్ళినా ఎంతో కొంత బాధ ఇబ్బంది ఉంటుంది. అయితే ఒక రాజకీయ పార్టీగా సుదీర్ఘ కాలం మనుగడలో ఉన్న తెలుగుదేశంతో సమానంగా పదిహేనేళ్ళ వయసు మాత్రమే ఉన్న వైసీపీలో పెద్ద ఎత్తున జంపింగ్స్ జరుగుతున్నాయి. వైసీపీ నుంచి 2014 మొదలుపెడితే ఈ రోజు దాకా వెళ్ళిన వారు ఎంతో మంది.ఆ మాటకు వస్తే పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు కూడా గోడ దాటేయడం జరిగింది. బహుశా ఇది మరే పార్టీలో ఇంత రేంజిలో ఉండదేమో అని అంటారు. దానికి కారణం వైసీపీ అధినాయకత్వం అతి విశ్వాసం ధీమా కావచ్చు. దానిని వారు ఆత్మ విశ్వాసంగా చెప్పుకోవచ్చు కూడా. వైసీపీ ఏక శిలా సదృశ్యం . ఒక్కడితోనే ఏర్పడింది. ఇంత దాకా వచ్చింది.మళ్ళీ ఆ ఒక్కడుతోనే నిర్మాణం అవుతుంది అన్నదే ఆ పార్టీ థియరీ. కానీ పార్టీ అన్నాక అందరూ ఉండాలి. నాయకుడి ప్రజాకర్షణ శక్తి ఒక చోదక శక్తిగా పనిచేస్తుంది. గ్రాస్ రూట్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టంగా ఉండాలీ అంటే కనుక కచ్చితంగా అందరినీ పార్టీ లైన్ లో ఉంచుకోవాలి. అలాగే పార్టీ కోసం ఉంచుకోవాలి.అయితే వైసీపీలో ఎవరినీ బతిమాలే సీన్ ఉండదు. వారు పోతామంటే సైలెంట్ గా ఓకే అనేస్తారు అని చెబుతారు. అలా చాలా మంది బిగ్ షాట్స్ ని వైసీపీ



పోగొట్టుకుంది. ఇక చూస్తే కనుక ఓటమి తరువాత గడచిన పదకొండు నెలల కాలంలో వైసీపీ నుంచి ఎందరో బయటకు వెళ్ళిపోయారు. ముఖ్యంగా పదవులలో ఉన్న వారు పార్టీ మారడం విశేషమే. రాజ్యసభ సభ్యులు అలా నలుగురు పార్టీ నుంచి బయటకు వచ్చారు.ఇక ఎమ్మెల్సీలుగా ఉన్న వారు కూడా వైసీపీ నుంచి బయటకు వెళ్ళిపోతున్నారు. ఈ ప్రక్రియ అలా కొనసాగుతోంది కూడా. ఆ విధంగా చూస్తే తాజాగా శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న జకియా ఖానం వైసీపీకి తన పదవికి కూడా రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీని వల్ల వైసీపీకి భారీ షాక్ అని అంతా అంటున్నారు. అయితే వైసీపీ నిబ్బరంగానే ఉంది.ఎందుకంటే ఆమె కంటే ముందు ఒక అయిదురుగు వైసీపీని రాజీనామాలు చేశారు. వారంతా రాజీనామాలు చేసి నెలలు గడుస్తున్నా అవి ఆమోదముద్ర పొందలేదు. ఎందుకంటే శాసనమండలిలో చైర్మన్ గా ఉన్న వారు వైసీపీకి చెందిన కొయ్యె మోషేన్ రాజు. ఆయన వీటి మీద నిర్ణయం తీసుకోవాలి. ఆయన నిర్ణయం ప్రకటించడానికి కాల పరిమితి లేదు. ఆయన విచక్షణాధికారం బట్టి నిర్ణయం ప్రకటించవచ్చు.దాంతో ఈ రాజీనామాలు అక్కడ పెండింగులో ఉన్నాయి. దాంతో టెక్నికల్ గా వారంతా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలుగానే ఉంటారు. వారి రాజీనామాలు ఆమోదం పొందితేనే అవి కూటమికి దక్కుతాయి. మరో రెండేళ్ళకు పైగా మోషేన్ రాజు పదవీ కాలం ఉంది. అందువల్ల వైసీపీకి ఈ రాజీనామాల వల్ల ఇప్పట్లో వచ్చిన ముప్పేమీ లేదు అని అంటున్నారు. సో ఈ రోజున జకియా ఖానం రాజీనామా చేసినా రేపు మరొకరు చేసినా వైసీపీ బేఫికర్ గా ఉండవచ్చు అని అంటున్నారు.మరో వైపు చూస్తే రాజీనామాలు చేసి వెళు న్న వారు కూడా వైసీపీలోనే ఉన్నత స్థానాలు అందుకున్న వారు తప్ప వారు బయటకు వెళ్ళి ఆ రేంజిలో సాధించేది ఏదీ ఉండదని అంటున్నారు. అదే విధంగా చూసుకుంటే కనుక బలమైన నాయకులు ప్రజాకర్షణ నాయకులు వైసీపీలో జగన్ తరువాత ఆ స్థాయిలో ఎవరూ లేరు అని అంటున్నారు.

# సైబర్ మాఫియా దుర్మార్గాల్ని కళ్లకు కట్టినట్లు చెప్పిన హైదరాబాదీ



**హైదరాబాద్ :**సైబర్ మాఫియా ఎంత దారుణంగా.. దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్న విషయానికి సంబంధించిన వైనం వెలుగు చూడటం తెలిసిందే. టెలీకాలర్ ఉద్యోగం కోసమని వెళ్లి.. సైబర్ మాఫియా చేతిలో పడి.. కిందా మీదా పడి వారి చెర నుంచి తప్పించుకు వచ్చిన హైదరాబాదీ రహ్మత్ ఖాన్. హైదరాబాద్ లోని మాదన్నపేటకు చెందిన ఇతను విదేశాల్లో టెలీకాలర్ ఉద్యోమన్న మాయమాటల్ని నమ్మి మోసం పోవటం తెలిసిందే.తాజాగా తెలంగాణ బ్యూరో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సైబర్ మాఫియా పని తీరు గురించి వివరించి విస్మయానికి గురయ్యేలా చేశారు. తన పేదరికాన్ని అసరాగా చేసుకున్న కశ్మీర్ కు చెందిన ట్రావెల్ ఏజెంట్ ఆఫిఖీబాబా.. లావోస్ లో టెలికాలర్ ఉద్యోగం ఉందని చెప్పి మోసగించాడని చెప్పారు. చివరకు తాను వెళ్లి సైబర్ మాఫియా చేతుల్లో పడినట్లు చెప్పారు. తనను మోసం చేసిన కశ్మీర్ ట్రావెల్ ఏజెంట్ మీద ఫిర్యాదు చేశారు.పోలీసులకు రహ్మత్ ఖాన్ చెప్పిన విషయాల్ని అతని మాటల్లోనే చదివితే.. “లావోస్ లో టెలికాలర్ జాబ్ ఉందని చెబితే అందుకు అంగీకరించాను. ఇండియా నుంచి బ్యాంకాక్ తీసుకెళ్లారు. ఎయిర్ పోర్టులో బెల్ అనే ఇథోపియన్ నన్నురిసీవ్ చేసుకన్నాడు. పదకొండు గంటల బస్సు ప్రయాణం తర్వాత లావోస్ చేరుకున్నాం. అక్కడ నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ కు వెళ్లాం. అక్కడ చైనా వారు నడిపే ఒక సైబర్ కంపెనీలో ఉద్యోగం పేరుతో కాంట్రాక్ట్ మీద సంతకాలు తీసుకున్నారు. ఆ తర్వాత నా పాస్ పోర్టు.. ఫోన్ తీసుకున్నారు. సైబర్ మోసాల మీద పదిహేను రోజులు ట్రైనింగ్ ఇచ్చారు” అని చెప్పారు.ట్రైనింగ్ పూర్తి అయిన చెప్పారన్నారు.

# 24 గంటల్లో దేశాన్ని వీడి వెళ్లిపోవాలంటూ పాక్ అధికారికి భారత్ హుకుం

**న్యూఢిల్లీ :**భారత్ - పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల్ని కాల్పుల విరమణతో ఒక కొలిక్కి తీసుకొచ్చిన అనంతరం చోటు చేసుకున్న కీలక పరిణామంగా దీన్ని చెప్పాలి. భారత్ లో పని చేసే పాక్ హైకమిషన్ కార్యాలయంలోని ఒక ఉద్యోగిపై భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. సదరు అధికారిని 24 గంటల వ్యవధిలో దేశాన్ని విడిచి పెట్టి వెళ్లిపోవాల్సిందిగా సమన్లు జారీ చేసింది. తన దౌత్య కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు సదరు అధికారిని భారత ప్రభుత్వం పర్సనా నాన్ గ్రాటాగా ప్రకటించింది.దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వు మంగళవారం జారీ చేసింది. అసలేం జరిగిందంటే.. భారత్ లోని పాక్ హైకమిషన్ కార్యాలయంలో



విధులు నిర్వర్తిస్తున్న ఒక ఉద్యోగి పాక్ సీక్రెట్ సర్వీసు ఐఎస్ఐకు పని చేస్తున్నారని స్పష్టం చేసింది. తన దౌత్య కార్యకలాపాలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ.. భారత రహస్యాల్ని పాక్ ఐఎస్ఐ సర్వీ సుకు అందజేస్తున్నట్లుగా పేర్కొంది.ఈ నేపథ్యంలో సదరు అధి కారి 24 గంటల వ్యవధిలో భారత్ ను విడిచి పెట్టి వెళ్లిపో వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. పాక్ దౌత్య కార్యాల యంలో పని చేసే రెహమాన్ అనే అధికారి దౌత్య అధికారి ముసుగులో గూఢచర్యం చేస్తున్నట్లుగా భారత్ పేర్కొంటూ సమ న్లు జారీ చేసింది. తాజా సమన్లు పాకిస్తాన్ హైకమిషన్ ఛార్జ్ డి అఫైర్స్ కు మే 13న అంటే మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లుగా కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

# టీడీపీని కాదని బీజేపీలో చేరిన వైసీపీ ముస్లిం ఎమ్మెల్సీ



**కడప:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎంపికై ఆ తర్వాత శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ కూడా పనిచేసిన జకియా ఖానం అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ ఒకే రోజు ఆమె రెండు సంచలనాలు రేపారు. ఇందులో ఒకటి ఇన్నాళ్లూ తాను పనిచేసిన వైసీపీకి ఇప్పుడు అకారణంగా గుడ్ బై చెప్పడం అయితే టీడీపీలో చేరడానికి బదులు బీజేపీలో చేరిపోవడం మరొకటి. దీంతో ఏపీ రాజకీయాల్లో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ తరపున తొలిసారి ఎమ్మెల్సీ అయిన కడప జిల్లా నేత జకియా ఖానంకు ఆ పార్టీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ కూడా చేసింది. జగన్ సోషల్ ఇంజనీరింగ్ లో భాగంగా ఆమెకు ఈ పదవి దక్కింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ఆమె వైసీపీకి దూరం కావడం ప్రారంభించారు. అదే సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ను కలిశారు. వారితో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టారు. దీంతో ఆమె టీడీపీలో చేరడం ఖాయమని అంతా భావించారు. కానీ అక్కడే ట్విస్ట్ ఎదురైంది.టీడీపీలో చేరతారని భావించిన మండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకియా ఖానం ఇవాళ అనూహ్యంగా బీజేపీలో చేరిపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ఆమె కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. దేశంలో ముస్లిం వర్గాలు బీజేపీకి క్రమంగా దూరమవుతున్న వేళ జకియా ఖానం ఇలా అనూహ్యంగా కాషాయ పార్టీలో చేరడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ.. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అన్నారు. తమ పార్టీలో కుల మతాలకు తావు లేదని తెలిపారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అన్నారు. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ,
విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు.మరోవైపు జకియా ఖానం ఇలా టీడీపీని కాదని బీజేపీలో చేరడం వెనుక కూటమి వ్యూహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కడప జిల్లాకు చెందిన ఈ ముస్లిం ఎమ్మెల్సీని తమవైపుకు తిప్పుకోవడం ద్వారా బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదన్న సంకేతాలు పంపడం కాషాయ పార్టీ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఎలాగో మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవీకాలం ముగుస్తున్న తరుణంలో బీజేపీకి ఆ పదవి ఇచ్చేందుకు వీలుగా జకియా ఖానంను ఇలా తమ పార్టీలో చేర్చుకున్నట్లు కనిపిస్తోంది.

# విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు మరో గుడ్ న్యూస్




**విశాఖ:**ఏపీలోని రెండు కీలక నగరాలు విజయ వాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నాలకు ఊతం లభిస్తోంది. ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టుల డీపీఆర్ లు సిద్ధం చేసే ప్రక్రియతో పాటు టెండర్ల ప్రక్రియకూ రంగం సిద్ధమవుతుండగా.. ఇప్పుడు వీటికి మరో గుడ్ న్యూస్ అందింది. దీంతో ఇవాళ ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది.విజయవాడ,విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ లకు రుణాలు ఇచ్చేందుకు పలు విదేశీ బ్యాంకులు ముందుకొస్తున్నట్లు ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఇవాళ ప్రకటించింది. ఈ మేరకు బ్యాంకు ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి సమావేశం అయ్యారు. ఇందులో ఏపీలో మెట్రో ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చేందుకు జైకా,ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఆసక్తి చూపినట్లు ఆయన తెలిపారు.విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బ్యాంకు ప్రతినిధులు.. దీనిపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజయవాడతో పాటు విశాఖలో నిర్మించే రెండు మెట్రో ప్రాజెక్ట్ లకు అయ్యే వ్యయంలో 12000 కోట్లు రుణం అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇందులో విశాఖ మెట్రోకు 6100 కోట్లు,విజయవాడ మెట్రోకు 5900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు.ఈ మేరకు మెట్రో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి లోన్ ఇచ్చే బ్యాంకులతో మెట్రో కార్పొరేషన్ ఎండీ సంప్రదింపులు జరుపుతున్నారు.త్వరలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో విదేశీ బ్యాంకుల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్ట్ ఏర్పాటుకు వేగంగా ముందుకు వెళ్తున్న ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఈ మేరకు రుణసేకరణ ప్రక్రియను ముమ్మరం చేస్తోంది. దీనిపై క్లారిటీ వస్తే ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించి వేగంగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంలో ఊరట



న్యూఢిల్లీ, **మే 14:** ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. మొయినాబాద్ వద్ద ప్రైవేటు భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్న కేసులో జీవన్ రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మొయినాబాద్ భూ వ్యవహారంలో జీవన్ రెడ్డి పిటిషన్ కొట్టేసి, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో జీవన్ రెడ్డి సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (బుధవారం) సుప్రీంలో విచారణ జరిగింది.ఈ వ్యవహారంలో తన కుటుంబ సభ్యులకు బెయిల్ మంజూరు చేశారని కోర్టుకు జీవన్ రెడ్డి న్యాయవాది చెప్పారు. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ పార్థివాలా ధర్మాసనం తుది ఉత్తర్వులు ఇచ్చింది. ఒకవేళ దర్యాప్తునకు సహరించకపోతే విచారణాధికారులు తగిన చర్యలు తీసుకునే వెసులుబాటును సుప్రీం కోర్టు కల్పించింది.
కాగా.. మెకిలాలో 114 ఎకరాల భూమి కబ్జా చేశారంటూ ఆయనపై ఆ భూ యజమాని సామ దామోదర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జీవన్ రెడ్డిపై మోకిలాతో పాటు చేవెళ్ల పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. జీవన్ రెడ్డి భార్య, తల్లిపై కూడా చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

# శ్రవణ్ రావును విచారిస్తున్న సీసీఎస్ పోలీసులు



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్ రావు విచారిస్తున్న సీసీఎస్ పోలీసుల విచారణ కొనసాగుతోంది. అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌ను మోసం చేసిన కేసు శ్రవణ్ రావును అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ4గా శ్రవణ్ రావు భార్య స్వాతి రావును చేర్చారు. స్వాతిరావును కూడా సీసీఎస్ పోలీసులు విచారణ చేయనున్నారు. ఇన్ రథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిట్ డైరెక్టర్ అని చెప్పి శ్రవణ్ రావు మోసం చేశారు. ముడి ఇనుము సరఫరా చేసేందుకు అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. టన్నుకు రూ. 300 లాభం వస్తుందని చెప్పి రూ. 6.5 కోట్లు వసూలు చేసి.. మోసం చేసినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు. ఈ కేసులో భర్త శ్రవణ్ రావుతో కలిసి భార్య స్వాతి రావు మోసం చేసినట్లు నిర్ధారించారు.కాగా బెంగళూరులోని తన కంపెనీ నుంచి ఇనుప ఖనిజం కొనుగోలు చేస్తే అధిక లాభాలు ఇస్తానని నమ్మించిన శ్రవణ్‌రావు.. హైదరాబాద్‌లోని అఖండ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీకి రూ.6.5 కోట్లు టోపీ పెట్టాడు. ఈ కేసులో మంగళవారం శ్రవణ్‌రావును విచారించిన సీసీఎస్ పోలీసులు, ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీసీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లోని మిథిలా నగర్‌లో ఉన్న అఖండ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ ప్రధాన కార్యాలయానికి ఇన్‌రిథ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న శ్రవణ్ రావు 2022 జూన్‌లో వెళ్లారు. అక్కడ అఖండ డైరెక్టర్ ఆకర్ష్ కృష్ణను కలిశారు. బెంగళూరులోని సండూరులో ఉన్న ఎకోర్ ఇండస్ట్రీస్ తన ఆధీనంలోనే ఉందని, దానికి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు బురిడీ కొట్టించారు. ఎకోర్ ఇండస్ట్రీస్ నుంచి ఇనుప ఖనిజం (ముడి ఇనుము) కొనుగోలు చేస్తే టన్నుకు రూ.300 లాభం ఉంటుందని నమ్మబలికారు. శ్రవణ్ మాటలు నమ్మిన అఖండ సంస్థ.. విడతల వారీగా రూ. కోట్ల విలువైన ఖనిజాన్ని కొనుగోలు చేసింది. తన అకౌంటెంట్ ద్వారా మెయిల్ చేయించి అఖండ నుంచి రూ. 6.5 కోట్ల పై చిలుకు డబ్బును తన ఖాతాలకు మళ్లించుకున్నారు. ఆ తర్వాత సరుకు సరఫరా చేయలేదు. దీనిపై 2024 జూలైలో అఖండ సంస్థ ప్రతినిధులు ఆరా తీయగా.. శ్రవణ్‌రావుతో పాటు ఎకోర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న ఉమా మహేశ్వర్‌రెడ్డి, శ్రవణ్‌రావు అనుచరుడు వేదమూర్తితో కలిసి అఖండ సంస్థకు రూ. 6.5 కోట్లకు పైగా టోపీ పెట్టినట్లు గుర్తించారు.

## మహిళ గొంతు కోసి.. హత్య.. వీడిన మిస్టరీ..



**హైదరాబాద్:** చాంద్రాయణగుట్ట ఐదు రోజుల క్రితం జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. తనను పెళ్లి చేసుకోవాలని మహిళ ఒత్తిడి చేయడంతోనే వ్యక్తి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. మహిళ గొంతు కోసి.. హత్య చేసి.. తగులబెట్టాడు.. ఆపై తనకేం తెలియనట్టు బయటకు వచ్చి కేకలు పెట్టాడు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పే యత్నం చేశాడు. మహిళ ఆత్మహత్య చేసుకుందని చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.కూలి పనులు చేసుకుంటూ కేశవగిరిలో నివాసం ఉంటున్న కేతావత్ బుజ్జి అనే మహిళ.. భర్త రూప్లా చనిపోవడంతో.. ఒంటరిగా ఉంటోంది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన మేస్త్రీ జుల్ఫికర్ అలీతో బుజ్జికి అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో బుజ్జి ఇంటి పక్కనే అతను అద్దెకు దిగాడు. వివాహం చేసుకోవాలని అతనిపై బుజ్జి ఒత్తిడి తెచ్చింది. దీంతో ఆమె అడ్డు తొలగించుకునేందుకు జుల్ఫికర్ అలీ హత్యకు ప్లాన్ చేశాడు. ఈ నెల 8న అర్ధరాత్రి బుజ్జి గొంతు కోసి హత్య చేశాడు. బుజ్జి మృతదేహాన్ని ఇంట్లోనే తగలబెట్టి.. బయటకు పరిగెత్తుకు వచ్చి.. ఏమీ తెలియనట్లు బుజ్జి ఇంట్లో మంటలు చెలరేగాయి అంటూ..

కేకలు పెట్టి చుట్టు పక్కలవాళ్లను లేపాడు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కాల్ డేటా ఆధారంగా జుల్ఫికర్ ఆలీయే హత్య చేశాడని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.ఇన్‌స్పెక్టర్ రౌతు గోపీ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కేతావత్ బుజ్జి అలియాస్ లక్ష్మి(40) కేశవగిరి హిల్స్ ప్రాంతంలో ఏడేళ్లుగా ఓ ఇంట్లో అద్దెకుంటోందని.. లేబర్ అడ్డా మీద కూలి పనికి వెళ్లేదని చెప్పారు. భర్త రూప్లా పెళ్ళయిన ఐదేళ్లకే మృతిచెందాడని, ఆమెకు ఒక కొడుకు ఉన్నాడని, అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాడన్నారు.

## పోస్టాఫీస్ స్కీంలో రూ.10 లక్షల పెట్టుబడి..




**హైదరాబాద్:** ప్రస్తుత ఆర్థిక ప్రపంచంలో అనేక మంది కూడా తక్కువ సమయంలో పెద్ద మొత్తాలను పొం దాలని చూస్తున్నారు. ఇదే సమయంలో ఇంకొంత మంది మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా చేసిన పెట్టుబడులు డబుల్ కావాలని కోరుకుం టున్నారు. ఇలాంటి వారికి పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంబెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు. ఈ స్కీంలో మీరు ఇన్వెస్ట్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన రిస్క్ ఫ్రీ ఇన్వెస్ట్‌మెంట్ సౌకర్యం మీకు లభిస్తుంది. అయితే ఈ స్కీంలో 10 లక్షల రూపాయలు పెట్టుబడి చేస్తే ఎంత కాలంలో డబుల్ అవుతుంది. ఈ పథకం లాభాలు ఏంటనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీం అనేది ఫిక్స్‌డ్ డిపాజిట్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది 1, 2, 3, 5 సంవత్సరాల వరకు ఉంటుంది. ఆ తర్వాత దీన్ని ప్రతి 5 సంవత్సరాలకు పొడిగింపు చేసుకోవచ్చు. దీంతోపాటు వడ్డీ రేటు కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. కానీ ఒకసారి మీరు డిపాజిట్ చేసిన తర్వాత, ఆ కాలానికి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేటు మాత్రమే మీకు వర్తిస్తుంది.రూ. 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే..మీరు పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంలో రూ. 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే, ప్రస్తుతం 7.5% వార్షిక వడ్డీ రేటు ప్రకారం మీకు పదేళ్ల తర్వాత రూ.21 లక్షలు లభిస్తాయి. కాంపౌండ్ ఇంట్రెస్ట్ విధానంలో 10 ఏళ్ల తర్వాత ఈ మొత్తం మీకు లభిస్తుంది. దీనికి స్టాక్ మార్కెట్ పెట్టుబడులకు సంబంధం ఉండదు. కాబట్టి మీరు చేసిన పెట్టుబడిని ఎలాంటి రిస్క్ లేకుండా పొందుతారు.

## ఎలుగుబంటి సంచారం.. బిక్కుబిక్కుమంటున్న జనం



**జన్నారం, మే14 :** మంచిర్యాల జిల్లా కవ్వాల పులుల అభయారణ్యం సమీపంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషనులోకి రాత్రి వేళల్లో ఎలుగుబంటి వస్తుండడంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం తెల్లవారుజామున ఓ ఎలుగు బంటి స్థానిక విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లోకి రావడంతో సబ్ స్టేషనులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఆ ఎలుగుబంటిని చూసి అవాక్కై ఆందోళనకు గురయ్యారు. గత వారం రోజులుగా ఓ ఎలుగుబంటి విద్యుత్ శాఖ సబ్ స్టేషన్, జువ్విగూడ, పైడిపల్లి, జింకల పునరుత్పత్తి కేంద్రం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా రాత్రి వేళల్లో, వేకువజామున తిరుగుతుందని, తాము ఆ ఎలుగుబంటిని చూశామని పలువురు ప్రజలు తెలిపారు.దీంతో సబ్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ రాత్రులు కాలం గడుపుతూ, ఎప్పుడు తెల్లవారుతుందోనని భయంతో వణికిపోతున్నారు. ఎలుగుబంటి ఎప్పుడు వచ్చి దాడి చేస్తుందేమోనని విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు మరింత భయాందోళనకు లోనవుతున్నారు. అభయారణ్యానికి విద్యుత్ సబ్ స్టేషన్, ఆయా గ్రామాలు పక్కనే ఉండడంతో వన్యప్రాణులు రాత్రి, తెల్లవారుజాముల్లో సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై స్థానిక అటవీ బీట్ అధికారిణి లాల్బాయిని మధ్యాహ్నం సంప్రదించగా, అడవిలోని వన్నెప్రాణులు రాత్రి సంచరిస్తాయన్నారు. ఈ మార్గం రాత్రి, తెల్లవారుజామున ప్రయాణించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి నడక కోసం వచ్చే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు

## కిల్లర్ టైగర్ చిక్కింది బోనులో బంధించి చంద్రపూర్‌కు తరలింపు



**ఉమ్మడి ఆదిలాబాద్ :** తెలంగాణ సరిహద్దుల్లోని చంద్రపూర్ జిల్లాలో నాలుగు రోజుల వ్యవధిలోనే ఐదుగురిపై పంజా విసిరి పొట్టన పెట్టుకున్న కిల్లర్ టైగర్ ను ఎట్టకేలకు రెస్క్యూ టీం వలపన్ని పట్టుకుంది. చంద్రపూర్ అటవీ ప్రాంతంలో వరుస దాడులతో హడలెత్తిస్తూ అటవీ శివారు గ్రామాల ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి జాడ కోసం ప్రత్యేక అటవీ సిబ్బంది గత మూడు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించింది. చంద్రపూర్ జిల్లా డోంగర్ గావ్ అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలను పసిగట్టిన సిబ్బంది ప్రత్యేక బోను ఏర్పాటు చేసి మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహ లేకుండా చేశారు. అనంతరం చంద్రపూర్ జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సంరక్షణ కేంద్రానికి తరలించినట్టు అటవీ క్షేత్రాధికారి విశాల్ సాల్కర్ తెలిపారు. ఈ పెద్దపులి తన పిల్లలతో కలిసి ముగ్గురు మహిళలపై దాడి చేసి హతమార్చినట్టు అధికారులు నిర్ధారించారు. పెద్దపులి పిల్లల జాడ కోసం గాలిస్తున్నామని తెలిపారు.వరుస దాడులతో భయం భయం..చంద్రపూర్ జిల్లా సరిహద్దుల్లో అడవికి వెళ్లిన తునికాకు కూలీలపై పెద్దపులి దాడిచేసిన ఘటన సరిహద్దు అటవీ ప్రాంతంలో అలజడి రేపింది. పులుల అభయారణ్యంలోకి కూలీలు వెళ్లవద్దని తునికాకు సేకరణ కూడా నిలిపివేశామని అటవీ అధికారులు విధించారు. అయితే పెద్ద పులుల సంచారం పెరగడంతో ఆదివాసీ గిరిజన పల్లెల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

ఫలించిన రెస్క్యూ ఆపరేషన్ఐదుగురు తునికాకు కూలీలను హతమార్చిన పెద్దపులి బోనులో చిక్కడంతో అటవీ అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ఫలించింది. దీంతో ఆదివాసీ కూలీలు, సామాన్య ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈనెల 10న చంద్రపూర్ జిల్లా సిందెవాహి తాలూకా మెండమాల గ్రామానికి చెందిన తునికాకు కూలీలపై పంజా విసిరి ముగ్గురు మహిళలను పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే. చార్గావ్ అటవీ క్షేత్ర పరిధిలోని ఓ చెరువు సమీపంలో కొంత చౌదరి (65), శుభాంగి చౌదరి (28), రేఖాసిండే (51) అనే ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. మరుసటి రోజు 11న మూల్ తాలుకా నాగోడ గ్రామానికి చెందిన విమల షిండే (64) అనే మహిళపై దాడి చేసి పులి హతమార్చింది. వరుస దాడులతో హడలెత్తించిన మ్యాన్ ఈటర్ ను పట్టుకునేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేయగా ఒక బోనులోకి దూరి పెద్దపులి చిక్కింది.

# సోఫియా ఖురేషీని అలా చూడటం ఏమిటి మంత్రివర్యా



**మధ్యప్రదేశ్:**కలలో కూడా కొందరు గురించి తప్పుగా అనుకోకూడదు. ఒకవేళ అనుకుంటే అంతకు మించిన పాపం మరొకటి ఉండదు. క్రమశిక్షణకు మారుపేరుగా.. దేశ భక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే వారిని ఉద్దేశించి పల్లెత్తు మాట అన్నా అది పెద్ద తప్పే అవుతుంది. అందులోనా కీలక స్థానాల్లో ఉన్న వారు మరింత ఒళ్లు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఎవరేం చెప్పినా.. ఈ దేశంలో అన్ని మతాల వారు ఉండాల్సిందే. అప్పుడే భారతదేశం అవుతుంది. సనాతన ధర్మాన్ని అభిమానించి.. ఆరాధించే వారు ఎవరైనా సరే ఇందుకు ఒప్పుకుం టారు.ఎందుకంటే హిందూ సనాతన ధర్మం ఎప్పుడూ అన్య మతాల్ని ద్వేషించలేదు. అకారణంగా నిందించలేదు. ఆ సంస్కారం హిందూ సనాతన ధర్మానిది. అందరికి తగినంత స్వేచ్ఛను ఇచ్చిందన్నది నిజం. అలాంటి గొప్ప ధర్మాన్ని పరిమిత దృక్పథంతో చూస్తూ.. తప్పుడు వ్యాఖ్యలు చేయటం తప్పు అవుతుంది. ఇదంతా ఎందుకంటే మధ్యప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా చేసిన ఘన కార్యం కారణంగానే.తాజాగా ఆయన మాట్లాడుతూ చేసిన ఒక వ్యాఖ్య వివాదాస్పదంగా మారటమే కాదు.. ఆయన వ్యాఖ్యలు విన్న ప్రతి ఒక్కరు తిట్టిపోస్తున్నారు. పాకిస్తాన్ తో జరిగిన పోరుకు సంబంధించిన వివరాల్ని మీడియాకు అందజేసిన వీర నారీమణుల్లో సోఫియా ఖురేషీ ఒకరు. ఆమెను మతం కోణంలో చూడటం మధ్యప్రదేశ్ మంత్రి చేసిన ఘోర తప్పిదం. 'ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారు. ఉగ్రవాదుల మతానికి చెందిన సోదరిని.. సైనిక విమానంలో మోడీజీ పాక్ కు పంపించి పాఠం నేర్పించారు' అంటూ నోరు పారేసుకున్నారు.ఈ వ్యాఖ్యలు విన్న వారెవరూ ఆయనో బాధ్యత కలిగిన మంత్రిగా భావించరు. ఆయన వ్యాఖ్యలు పెనుదుమారంగా మారాయి. ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్న వేళ.. మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఆయన్ను పిలిచి చివాట్లు పెట్టింది. దీంతో తన తప్పును తెలుసుకున్న సదరు మంత్రి.. తాను చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పిస్తే పదిసార్లు క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఉగ్రవాదుల దుశ్చర్యలతో తన మనసు వికలమై అలాంటి వ్యాఖ్యలు చేసినట్లుగా పేర్కొన్నారు. కులాలకు.. మతాలకు అతీతంగా ఖురేషీ చేసిన సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నట్లుగా షా స్పష్టం చేశారు. అయినా.. సోఫియా ఖురేషీ లాంటి వారికి మతాన్ని అంటకట్టటానికి మించిన దుర్మార్గం మరొకటి ఉండదు. ఇలాంటి తప్పులు తమ నేతలతో జరగకుండా బీజేపీ అధినాయకత్వం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# దేశంలో ట్రంప్ టవర్స్ మరో పెను సంచలనం

**అమెరికా:**గురుగ్రామ్ రియల్ ఎస్టేట్ మార్కెట్లో సరికొత్త సంచలనం నమోదైంది. నగరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండవ ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్, ఆరంభించిన మొదటి రోజే పూర్తిగా అమ్ముడై రికార్డు సృష్టించింది. ఈ మెగా సేల్ ద్వారా డెవలపర్లు స్మార్ట్‌వరల్డ్, ట్రైబెకా ఏకంగా 3,250 కోట్ల అమ్మకాలు సాధించారు. స్మార్ట్‌వరల్డ్ నిర్మాణం, అభివృద్ధి, కస్టమర్ అనుభవాన్ని పర్యవేక్షిస్తుంది. ట్రైబెకా డిజైన్, మార్కెటింగ్, విక్రయాలు, నాణ్యత నియంత్రణ.. భారతదేశంలో ట్రంప్ బ్రాండ్ యొక్క ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తుంది.

భారతదేశంలో ట్రంప్ బ్రాండ్: ఇది గురుగ్రామ్‌లో రెండవ ట్రంప్-బ్రాండెడ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్. భారతదేశంలో ఆరవది. భారతదేశం ప్రస్తుతం అమెరికా వెలుపల ట్రంప్ బ్రాండ్‌కు అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది.- విక్రయానికి కారణాలు:ఈ అద్భుతమైన విక్రయం గురుగ్రామ్‌లో విలాసవంతమైన రియల్ ఎస్టేట్ పట్ల పెరుగుతున్న ఆకాంక్షను.. ట్రంప్ బ్రాండ్ పట్ల ఉన్న బలమైన ఆకర్షణను స్పష్టంగా తెలియజేస్తుంది. ముఖ్యంగా అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు ,ప్రవాస భారతీయుల నుండి అల్ట్రా-ప్రీమియం బ్రాండెడ్ నివాసాలకు భారీ డిమాండ్ ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, విశిష్టమైన డిజైన్ , ట్రంప్ బ్రాండ్ యొక్క ప్రపంచవ్యాప్త ప్రతిష్ట




ఈ ప్రాజెక్ట్ విజయానికి దోహదపడ్డాయి.స్మార్ట్‌వరల్డ్ డెవలపర్స్ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్ మాట్లాడుతూ "ట్రంప్ రెసిడెన్సెస్ పట్ల అసాధారణ స్పందన భారతదేశంలో ప్రపంచ స్థాయి జీవనశైలి పట్ల ఉన్న ఆకాంక్షకు నిదర్శనం" అని పేర్కొన్నారు. ట్రైబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా మాట్లాడుతూ "ఈ ప్రారంభం ట్రంప్ బ్రాండ్ యొక్క అద్భుతమైన ఆకర్షణను భారతదేశంలోని అత్యంత వివేకం గల కొనుగోలుదారులతో ఇది ఎంత లోతుగా ప్రతిధ్వనిస్తుందో రుజువు చేస్తుంది. మొదటి రోజే 3,250 కోట్ల అమ్మకాలు సాధించడం దేశంలోనే అతిపెద్ద లగ్జరీ డీల్స్‌లో ఒకటిగా నిలుస్తుంది" అని అన్నారు.- గురుగ్రామ్ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలోపేతం:

ఈ ప్రాజెక్ట్ విజయం గురుగ్రామ్‌ను హై-ఎండ్ జీవనశైలికి కేంద్రంగా మరింత బలోపేతం చేస్తుంది. మెరుగైన మౌలిక సదుపాయాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య కేంద్రాలు ఉన్నత జీవన ప్రమాణాలు గురుగ్రామ్‌ను విలాసవంతమైన గృహ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుస్తున్నాయి. డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడం కూడా ధరల పెరుగుదలకు ఇలాంటి ప్రాజెక్టులకు భారీ స్పందనకు ఒక కారణం అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఉత్తర భారతదేశంలో ట్రంప్ బ్రాండ్‌తో నిర్మించిన రెండవ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ఇది. మొదటి ప్రాజెక్ట్, ట్రంప్ టవర్స్ ఢిల్లీ ఎన్‌సిఆర్, కూడా గురుగ్రామ్‌లోనే ఉంది. ఇది 2018లో ప్రారంభించబడింది. ఇప్పటికే పూర్తిగా అమ్ముడైంది. దీని డెలివరీ ఈ నెలాఖరులోగా జరగనుంది. మొదటి ప్రాజెక్ట్ విజయం కూడా రెండవ ప్రాజెక్ట్‌పై కొనుగోలుదారుల నమ్మకాన్ని పెంచింది.మొత్తంగా గురుగ్రామ్‌లోని రెండవ ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్ ప్రారంభించిన రోజే పూర్తిగా అమ్ముడవడం భారతీయ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ యొక్క బలాన్ని.. సంపన్న కొనుగోలుదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ భావిస్తున్నారు.

# అదే పని మళ్లీ చేస్తే.. ప్రపంచ పటంలో పాక్ ఉండదు..




**మధ్యప్రదేశ్ :**మిగిలిన సంగతులు ఎలా ఉన్నా.. మోడీ మంత్రివర్గంలోని కేంద్ర మంత్రులు ఒక అంశాన్ని మాత్రం తూచా తప్పకుండా పాటిస్తారు. విషయం ఏదైనా.. అంశం మరేదైనా.. స్పందించే విషయంలో ఆచితూచి అన్నట్లు వ్యవహరిస్తారు. స్వతంత్రంగా.. స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టపడరు. తమ మనసులోని మాటల్ని వెల్లడించేందుకు సంకోచిస్తారు.ఇందుకు గడ్కరీ ఒక్కరు మాత్రమే మినహాయింపుగా చెప్పాలి. మోడీ.. అమిత్ షా ఇద్దరిని విడదీసి చూడలేం కాబట్టి.. ఆ ఇద్దరిని వదిలేస్తే.. మిగిలిన కేంద్రమంత్రులు నోరు విప్పేందుకు.. ఆయా అంశాల మీద మాట్లాడేందుకు ఆసక్తి చూపరు.భారత్ - పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల మీద కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తప్పించి ఇంకెవరూ మాట్లాడటం కనిపించదు. రాజ నాథ్ సింగ్ కూడా రక్షణ మంత్రి కావటంతోనే మాట్లాడారని చెప్పాలి. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన నేపథ్యంలో.. పరిస్థితులు నెమ్మదిగా యాధావిధిగా మారుతున్న సందర్భంలో కేంద్ర మంత్రి ఒకరు స్పందించిన తీరు ఆసక్తికరంగా మారింది.రొటీన్ కు భిన్నంగా చోటు చేసుకున్న ఈ ఉదంతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ఆయన.. తాజాగా మాట్లాడుతూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ మరోసారి ఉల్లంఘిస్తే ప్రపంచ పటంలో తన ఉనికిని కోల్పోతుందని హెచ్చరించారు. పాక్ అహంకారాన్ని ప్రపంచ దేశాల నేతలు సైతం ఎండగడుతున్నట్లుగా పేర్కొన్నారు.ఛత్తీస్ గఢ్ లోని అంబికాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మోర్ అవాస్ మోర్ అధికార్ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన.. పహల్గాం ఉగ్రఘటనకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం పాక్ కు గట్టిగా బదులిచ్చినట్లుగా పేర్కొన్నారు. "మన ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచిన వాడి నట్టింటికి వెళ్లి నాశనం చేయటం దేశ శౌర్యానికి ప్రతీక. భారత్ ఎవరితోనూ గొడవలు పెట్టుకోదు.

# ఊచకోతను గుర్తుకు తెచ్చేలా మైక్రోసాఫ్ట్ లేఆఫ్ లు

**హైదరాబాద్:** సాంకేతికత పెరిగే కొద్దీ.. మానవ వనరుల్ని తక్కువగా వినియోగించి మెషిన్లతో పని చేయించటం ఎక్కువ చేయటం చూస్తున్నదే. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో కోత పెట్టే దిశగా కంపెనీలు అడుగులు వేస్తుంటాయి. తాజాగా దిగ్గజ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల లేఆఫ్ ఊచకోతకు సిద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సిబ్బందిలో కొందరిపై వేటు వేసేందుకు ప్లాన్ చేసింది. తాజా నిర్ణయం వేలాది మంది ఉద్యోగులపై ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు.ఈ లేఆఫ్ ల సందర్భంగా రెండేళ్ల క్రితం అంటే.. 2023లో భారీగా లేఆఫ్ లను ప్రకటించటం.. దాదాపు పది వేల మంది ఉద్యోగుల్ని తొలగించటం తెలిసిందే. మైక్రోసాఫ్ట్ లో అతి పెద్ద లేఆఫ్ అదే అన్న విషయం అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. తాజా లేఆఫ్ లు.. 2023 తర్వాత చేపట్టే రెండో అతి పెద్ద లేఆఫ్ గా అభివర్ణిస్తున్నారు.సంస్థ వర్గాల నుంచి అందుతున్న అనధికార సమాచారం ప్రకారం ఈసారి లేఆఫ్ లు 3 శాతం వరకు




ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు 2.28 లక్షల మంది ఉంటారని అంచనా. ఇందులో కనిష్ఠంగా మూడు శాతం ఉద్యోగాల మీద కోత పెట్టేందుకు వీలుగా ప్లాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్కెట్ లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు వీలుగా సంస్థాగతంగా ఎప్పటికప్పుడు మార్పులు చేయటం మామూలే అని.. అలాంటి పనే తాజాగా జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో సంస్థ ఏదైనా.. తాను ఎదిగే కొద్దీ.. ఖర్చుల మీద కత్తి దూసే ధోరణి పెరుగుతోంది. ఖర్చుల కోత అన్నంతనే ఉద్యోగుల్ని తీసేయటం ఒక అలవాటుగా మారుతోంది. ఇందుకు దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్.. గూగుల లాంటివి కూడా మినహాయింపు కాకుండా పోతున్నాయి.మైక్రోసాఫ్ట్ తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్ మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడుతుందని చెబుతన్నారు. నిజానికి ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో పని తీరు ఆధారంగా కొంతమందిపై వేటు వేసింది సంస్థ. అయితే.. తాజాగా అమలు చేస్తున్న లేఆఫ్ లు.. ఉద్యోగుల పనితీరుతో సంబంధం లేదని చెబుతున్నారు. మైక్రోసాఫ్ట్ మొదలు పెట్టిన తాజా లేఆఫ్ ల ఊచకోత రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు ఇదే తరహా బాట పట్టొచ్చన్న వినిపిస్తోంది.

# హత్యకేసులో టీడీపీ ఎమ్మెల్యే సోదరుడు అరెస్ట్

**చిప్పగిరి:**'రాజకీయం, రౌడీయిజం ఒక్కటి కాదురోరేర్'... ఒక సినిమాలోని డైలాగ్. కాకపోతే రెండు అవి భక్త కవలలు అనేది చాలామంది అనుభ వజ్ఞుల అనుభవం! ఈ క్రమంలో తాజాగా ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి, ఎమ్మార్పీఎస్ రాయ లసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనా రాయణ హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుమ్మనూరు నారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు.అవును... హత్యకేసులో ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణను మంగ ళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. స్వగ్రామం చిప్పగిరి మండలం, గుమ్మనూరు గ్రామంలోని ఇంట్లో నారాయణ ఉన్నారనే పక్కా సమాచారంతో ఈస్పీ హుసేన్ పీరా, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో భారీఎత్తున పోలీసు బలగాలు గుమ్మనూరు చేరుకొని అరెస్ట్ చేశారు.




కాగా... కాంగ్రెస్ నేత చిప్పగిరి లక్ష్మీనారాయణ గుంతకల్లులో పనులు ముగించుకొని తన వాహనంలో స్వగ్రామం చిప్పగిరికి బయలుదేరగా.. గుంతకల్లు శివారులో రిల్వే గేటు వద్ద పక్కా ప్రణాళికతో.. టిప్పర్ తో ఢీకొట్టి, ఆ వెంటనే మారణాయుధాలతో అతిదారుణంగా హతమార్చిన సంగతి తెలిసిందే.లక్ష్మీనారాయణ 2007 నవంబర్ 18న జరిగిన కర్నూలు జిల్లా కీలక టీడీపీ నేత, కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైకుంఠ శ్రీరాములు, ఆయన సతీమణి శకుంతలమ్మ దంపతుల జంట హత్య కేసులో ఏడో నిందితుడిగా ఉన్నారు. అయితే.. ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ నేపథ్యంలో దీనికి ప్రతీకారంగానే ఈ హత్య జరిగి ఉంటుందని భావిస్తున్నారు!అయితే... గుంతకల్లు టౌన్ లోని ఓ భూమి విషయంలో లక్ష్మీనారాయణకు, గుంతకల్లుకు చెందిన గౌసియాబేగం మధ్య విభేదాలు తలెత్తడంతో.. గౌసీయా ఈ హత్య చేయించారని పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో.. గైసీయాతోపాటు ఆమె పెద్దన్న, సైభాగ్య, రాజేష్ లతో పాటు మరో ఆరుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# కోటికలపూడి పార్టీ ఆధ్యక్షులుగా ఎన్నిక అయినా అర్జా సుధాకర్



**మైలవరం ప్రతినిధి:** కొటికలపూడి తెలుగు దేశం పార్టీ ఆధ్వక్షులుగా ఎన్నిక అయినా అర్జా సుధాకర్ జంపాల సీతారామయ్య, కార్యాలయంలో కలవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి . జంపాల సీతారామయ్య,అర్జా సుధాకర్ కి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన,అర్జా సుధాకర్, ఈరోజు కొటికలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికవ్వటం, తను పార్టీ కోసం చేసిన సేవలు ఈరోజు పార్టీ బాధ్యతలు అప్పగించింది, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శారీరక సౌష్టానికి వ్యాయామం అవసరం



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మానవుడు శారీరక రుగ్మతలకు గురికాకుండా ఉండుటకు వ్యాయామం చాలా అవసరమని మర్రి పాడు ఇంచార్జ్ గ్రంథ బాండగారి సూచించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన తరగతుల 17వ రోజు బుధవారం నాడు హాజరైన విద్యార్థులకు నీతికథలు వినడం, చదవడంపై అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి తెలుగు పొడుపు కథలు గురించి వివరణత్మాకంగా నల్ల బోర్డ్ పై వివరించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టడం జరిగింది. అనంతరం క్యారెమ్స్, స్నేక్ & లాడర్ లాంటి ఇండోర్ గేమ్స్, వ్యాయామాలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది

# మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం :** వేసవిలో దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రాలు దోహదం చేస్తాయని, పుణ్య క్షేత్రాల వద్ద ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రతి ఏడాది మావుళ్ళమ్మ దేవస్థాన సభ్యులు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. వేసవిలో ప్రతిఒక్కరూ ప్రధాన కూడలిలో ఇటువంటి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఆలయ మాజీ చైర్మన్ కారుమూరి సత్యనారాయణ మూర్తి, రావాడ రామ్మోహన్ రావు, భూషణం ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.ం

# సీబీఎస్ఈ ఫలితాల్లో భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు ప్రతిభ.....



**భీమవరం :** సీబీ ఎస్ఈ పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో భీమ వరం భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని భవన్స్ చైర్మన్ ఉద్ధరాజు కాశీ విశ్వనాథ్ రాజు, సెక్రెటరీ ఎస్ శ్రీరామరాజు తెలిపారు. భీమవరం ఆనంద పంక్షన్ హాల్లో జిల్లా రైస్ మిల్లర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భవన్స్ యాజమాన్యం అభినందించారు. పదో తరగతిలో సిహెచ్ఎంవి శ్రీకార్తిక్ 488 (98 శాతం) ఆర్ సాయి శ్రీరామ్ 482, ఎస్ కీర్తన 482, సాయి పి పాండ 471 మార్కులతో ప్రతిభ కనబరిచారని,సీబీఎస్ఈ ౦2 లో కె హంసిక 477 మార్కులతో జిల్లాలోనే మొదటి స్థానం సాధించారని తెలిపారు. వారితోపాటు వివిఎల్ చెక్రిష్ 459, ఏ ఆదర్శ్ 456, జి ప్రణీత్ వర్మ 410, చిరాగ్ అగర్వాల్ 407, కె ధర్మ తేజ 394 మార్కులతో ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు. భవన్స్ 5 బ్రాంచ్ (భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి) లోనూ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనంతరంకేక్ కట్ చేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, డైరెక్టర్ ఎం సత్యనా రాయణ మూర్తి, రఘుపతి రాజు, ప్రిన్సిపాల్స్ సురేష్ బాలకృష్ణన్, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, పవన్, కంతేటి వెంకటరాజు,జిల్లా రైస్ మిల్లర్స్ సభ్యులు,ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లక్ష గులాబీ పుష్పాలతో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ....



**భీమవరం :** భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ మహెూత్సవంలో భాగంగా రెండో రోజు బుధవారం అమ్మవారికి లక్ష గులాబీ పుష్పాలతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో తోటకూర కృష్ణ, ఫణి లక్ష్మీ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి లలితా పారాయణం, హారతులు, నీరాజన మంత్ర పుష్పాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ లు, వివిధ రకాల పుష్పాలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. గురువారం ముగింపు రోజున 100 కేజీల పులిహోర నైవేద్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# బీడీసీ ఛానెల్ అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు, శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు





**మైలవరం ప్రతినిధి:** బుడమేరు డైవర్షన్ ఛానల్ అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు. బుధవారం ఉదయం పరిశీలించారు. కొండపల్లి శాంతినగర్, కవులూరు శివారు ప్రాంతాల్లో బుడమేరు డైవర్షన్ ఛానల్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బీడీసీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.39.05 కోట్లు కేటాయించింది. ఇందులో బుడమేరు హెడ్ రెగ్యులేటర్ మరమ్మతులకు రూ.1.08 కోట్లు, మిగిలిన పనులకు రూ.37.97 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో గత ఏడాది వరద భీభత్సానికి బుడమేరుకు పడిన ప్రధాన గండికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అక్కడ అధికారులకు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. సాధ్యమైనంత త్వరగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజను నాటికి పనులు ముగించాలన్నారు. ఇదిలా ఉండగా బీడీసీకి పడిన గండ్లు వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఒక్కో గండి వల్ల దాదాపు 60 నుంచి 70 ఎకరాలకు పైగా మాగాణి ముంపునకు గురైందని మంత్రి రామానాయుడు కి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వివరించారు. ప్రాణనష్టం కూడా జరిగిందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని గత ఏడాది సంభవించిన వరదల ఉధృతికి ఇంకా చాలా చోట్ల చెరువులకు, వాగులకు గండ్లు పడ్డాయని వాటికి కూడా తక్షణమే మరమ్మతులు చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కోరారు. గతంలో చేసిన పనులకు కూడా నిధులు ఇవ్వాలని కోరారు. తగు చర్యలు చేపడతామని మంత్రి రామానాయుడు వెల్లడించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, మాట్లాడుతూ బుడమేరు డైవర్షన్ ఛానల్ రక్షణ గోడ పనుల ప్రారంభంతో పాటు, బీడీసీపై అసంపూర్తిగా మిగిలిన మూడు నూతన వంతెనలకు అప్రోచ్ల నిర్మాణానికి రూ.3 కోట్లతో అంచనాలు రూపొందించగా అనుమతులు రావడంతో పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొత్త వంతెనలు వినియోగంలోకి వస్తే కొండపల్లి శాంతి నగర్,ఈలప్రోలు వద్ద పాత వంతెనలు తొలగించనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ఆరు గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, రైతుల కష్టాలు తీరనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరుపేదల నిరసన సెగ

### నిరుపేదలపై తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి దౌర్జన్యం అరికట్టాలి: సిపిఐ





**బద్వేల్/నెల్లూరు బ్యూరో :** గోపవరం మండలం పి పి కుంట వద్ద గత రెండు సంవత్సరాలుగా నీడ గూడు లేని నిరుపేద ప్రజలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ స్వార్థాలకు అనుకూలంగా గోపవరం మండల తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి వత్తాసు పలుకుతూ.. నిరుపేద ప్రజల పట్ల విచక్షణారహితంగా ప్రవర్తించడం సబబు కాదని గురువారం నాడు గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిరుపేదలు నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమం కు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి విరశేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువు మాట్లాడుతూ అభం శుభం ఎరగని నిరుపేదలపై స్థానిక తహసిల్దార్ దురుసుగా ప్రవర్తించడం సిగ్గుచేటు అని..నిరుపేద మహిళల పై చేయి చేసుకోవడం.. పెదలపై దౌర్జన్యంకు పాల్పడిన గోపవరం తహసీల్దార్త్రిభువన్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని రాజకీయ ఖద్దర్ చొక్కా నాయకుల అడుగులకు మడుగులు ఎత్తుతున్నారని గత రెండు సంవత్సరాలనుండి పీపీ కుంట వద్ద నివాసం ఉంటున్న పేదల జోలికి రాకుండా ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని.. హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్కజేయకుండా చట్టావ్యతిరేకంగా వ్యవహరించడం చేసిన గోపవరం తహసీల్దార్ ని విధులనుండి తొలిగించేంతవరకు తమ నిరసన కొనసాగుంతని..నిరుపేదలకు న్యాయం చేయాలని నైతిక విలువలను కాపాడుకోవలసిన అధికారులే చట్ట వ్యతిరేకంగా నిరుపేదలపై తమ స్వార్థానికి వచ్చినట్లు పెత్తనం పులమాలనుకుంటే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల యొక్క శ్రేయస్సును కోరుకోని వారికి అండ దండ ఉండి వారి కష్టాలను సమస్యలను పరిష్కరించవలసిన అధికారులే వారిపై విచక్షణ రహితంగా పలు అసభ్యకర పదజాలంతో దూషించడం ఎంతవరకు సబబు అని వాపోయారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి విరశేఖర్,పట్టణ కార్యదర్శి బాలు, పి.వి రమణ, ఓబులేసు మరియు పలువురు అఖిల పక్ష సంఘాల నాయకులు, నిరుపేద ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ సస్పెన్షన్ ను రద్దు చేయాలని మూడవ రోజు కొనసాగిన ధర్నా




**మంగళగిరి:** అక్రమంగా మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి నాగేశ్వరరావును ఏకపక్షంగా యాజమాన్యం కక్షతో అక్రమంగా సస్పెన్షన్ చేయటాన్ని ముక్తకంఠంతో ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఖండించారు. బుధవారం మంగళగిరి ఆర్టీసీ డిపోలో మూడవ రోజు కొనసాగిన ధర్నా. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వి నాగేశ్వరావుని అక్రమంగా ఏకపక్షంగా యాజమాన్య కక్షతో అక్రమంగా సస్పెండ్ చేయటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఎర్ర బ్యాడ్జీలు పెట్టుకొని విధులు నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ జరపాలని వారు డిమాండ్ చేశారు. యాజమాన్యం చొరవచూపి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహించి మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి అక్రమ సస్పెన్షన్ను రద్దు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు. సమస్యలను ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ దృష్టికి తీసుకొని వెళ్లి చర్చించుటకు కూడా అవకాశం లేని విధంగా నిరంకుశంగా ప్రస్తుత యాజమాన్యం వ్యవహరించుట పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ సస్పెన్షన్ రద్దు పరిచి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల డిపో స్థాయిలో జరగబోయే ఉద్యమాలకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వామి, గుంటూరు డిపో 1 సెక్రటరీ రత్నాకర్ , మంగళగిరి డిపో అధ్యక్షులు బి సాంబశివరావు, గౌరవ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, వీరయ్య, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

### ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు

### కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం



**మంగళగిరి:** కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు,నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్,నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో జనసేన వర్గ పోరు



**ఆత్మకూరు నెల్లూరు బ్యూరో :** ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ వర్గం ఒకవైపు జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మరోవైపు ఏపీ టిట్కో చైర్మన్ అజయ్ వేములపాటి మరో వర్గం ఆత్మకూరు జనసేన పార్టీలో యాక్టివ్ గా పని చేస్తున్నావు నీవు, మేము నీకంటే పార్టీలో ముందు వచ్చాము మా కంటే యాక్టివ్గా నువ్వు పనిచేస్తుంటే నీవల్ల నేను పార్టీలో వెనకబడి పోతున్నాను అని దువ్వూరు గ్రామ%శీ% లో దాడి భాను కిరణ్ అనే వ్యక్తి నెల్లూరు చిరంజీవి యువత అధ్యక్షుడు కృష్ణారెడ్డి సహాయముతో ఏఎస్ పేట జనసేన అక్బర్ బాషా వీళ్లు కొంతమంది రౌడీలను తీసుకు వచ్చి సంగం మండలం తరుణ్వాయి గ్రామం లో నివాసం ఉంటున్న సంగం మండల జనసేన సీనియర్ నాయకులు ఆత్మకూరు జనసేన అధ్యక్షులు నలిశెట్టి శ్రీధర్ అనుచరుడు అయినటువంటి మావిళ్ల ఆనందరావు ఇంటి మీదకు రాత్రి 9:30 గంటలకు వెళ్లి ఆయనపై పిడుగులు గుద్ది గాయపరిచారు. చుట్టుపక్కల వారు వచ్చి అడ్డం తీసి వాళ్లకు బుద్ధి చెప్పి పంపించేశారు. ఇటువంటి దుర్మార్గం ఏ పార్టీలో లేదు. జనసేన పార్టీలో ఎంత కష్టపడి పని చేసిన ఇటువంటి రౌడీ మూకల చేతులలో బలైపోతున్న జనసేన కార్యకర్తలు ఎందరో గ్రౌండ్ లెవెల్ లో ఇలా జరుగుతుంది అని ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిస్సహాయక స్థితిలో జనసేన కార్యకర్తలు. జనసేన పార్టీ విజయం సాధించక ముందు అజయ్ వేములపాటి అన్ని నియోజకవర్గ ఇన్చార్జిలతో చాలా సన్నితంగా వచ్చాడు. పార్టీ విజయం సాధించిన తర్వాత అజయ్ వేములపాటి ప్రవర్తన ఆలోచన పార్టీకి వ్యతిరేకంగా ఉంది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మీరైనా నెల్లూరు జిల్లా జనసేన ని దృష్టిలో పెట్టుకుని పది సంవత్సరముల నుండి జనసేన పార్టీ కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టబడిన జనసేన ఇన్చార్జిలు లో ఒకరిని నెల్లూరు జనసేన అధ్యక్షులుగా నియమించాలని మా యొక్క విన్నపం జై జనసేన....

# ప్లేఆఫ్స్‌లో బీసీసీఐ ఊహించని మార్పు ఢిల్లీకి లాభం, ముంబైకి నష్టం



భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత 2025 మళ్ళీ ప్రారంభం కానుంది. మే 12న ప్లేఆఫ్‌లతో సహా 17 మ్యాచ్‌ల కొత్త షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. అయితే, లీగ్ దశ మ్యాచ్‌లు బెంగళూరు, లక్నో, జైపూర్, ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్‌లలో జరుగుతాయని బోర్డు తెలియజేసింది. కానీ ప్లేఆఫ్, ఫైనల్ మ్యాచ్‌ల వేదిక గురించి మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. మీడియా నివేదికల ప్రకారం, అహ్మదాబాద్ ఫైనల్‌కు షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే బీసీసీఐ ప్లేఆఫ్‌లను ముంబై, అహ్మదాబాద్‌లలో నిర్వహించాలనుకుంది. కానీ, ఇప్పుడు ఈ జాబితాలో ఢిల్లీ పేరును కూడా చేర్చారు. బీసీసీఐ ఢిల్లీని ఎంచుకుంటే ముంబై నష్టపోతుంది.

ఎవరికి అవకాశం లభిస్తుంది?ఐపీఎల్ 2025 ప్లేఆఫ్‌లకు ఆతిథ్యం ఇవ్వడానికి ముంబైలోని వాంఖడే స్టేడియం, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ముందంజలో ఉన్నాయని గతంలో వార్తలు వచ్చాయి. ముంబైకి కనీసం ఒక ప్లేఆఫ్ మ్యాచ్ అయినా దక్కుతుందని భావిస్తున్నారు. ఫైనల్ మ్యాచ్ జూన్ 3న అహ్మదాబాద్‌లో జరిగే అవకాశం ఉంది. కానీ, టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, ఇప్పుడు ఢిల్లీ కూడా ప్లేఆఫ్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చే రేసులో చేరింది. ఇదే జరిగితే ముంబై నష్టపోతుంది. అదే సమయంలో, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ఆదాయం పెరగవచ్చు. అది ప్లేఆఫ్స్‌కు చేరుకుంటే, హోం గ్రౌండ్‌లో ఆడే ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు.

ఈ సీజన్‌లో ఢిల్లీ ఇప్పటికే అరుణ్ జైట్లీ స్టేడియంలో 4 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చింది. మిగిలిన 13 గ్రూప్ దశ మ్యాచ్‌లలో, 3 మ్యాచ్‌లు ఈ మైదానంలో జరుగుతాయి. గుజరాత్ టైటాన్స్‌తో జరిగే సొంత మ్యాచ్‌తో పాటు, ఢిల్లీ చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు కూడా ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 3న కోల్‌కతాలో భారీ వర్షం పడుతుందనే హెచ్చరిక కారణంగా, ఫైనల్ మ్యాచ్‌ను అక్కడికి మార్చారని తెలుస్తోంది.


# ఇంకా రిటైర్ అవ్వని టీమిండియా క్రికెటర్లు..



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మే 12న ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. కింగ్ కోహ్లీ 2011లో వెస్టిండీస్‌పై టెస్ట్ అరంగేట్రం చేశాడు. జనవరి 2025లో ఆస్ట్రేలియాపై తన చివరి టెస్ట్ ఆడాడు. గత 14 సంవత్సరాలలో, ఈ కుడిచేతి వాటం స్టార్ బ్యాట్స్‌మన్ 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మే 12న ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. కింగ్ కోహ్లీ 2011లో వెస్టిండీస్‌పై టెస్ట్ అరంగేట్రం చేశాడు. జనవరి 2025లో ఆస్ట్రేలియాపై తన చివరి టెస్ట్ ఆడాడు. గత 14 సంవత్సరాలలో, ఈ కుడిచేతి వాటం స్టార్ బ్యాట్స్‌మన్ 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. టెస్ట్ క్రికెటర్‌గా తన కెరీర్‌లో 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు సాధించాడు.కోహ్లీ ఈ ఫార్మాట్‌లో మరికొన్ని సంవత్సరాలు ఆడటం కొనసాగిస్తాడని అభిమానులు ఆశించారు. కానీ, రోహిత్ శర్మ టెస్ట్‌ల నుంచి రిటైర్ అయిన 5 రోజుల తర్వాత కోహ్లీ కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. కోహ్లీ కంటే ముందు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన చాలా మంది భారతీయ ఆటగాళ్ళు ఉన్నారు. కానీ, ఇందులో కొంతమంది ఇంకా రిటైర్మెంట్ ప్రకటించలేదని తెలిస్తే కచ్చితంగా ఆశ్చర్యపోతారు. అలాంటి ఆటగాళ్లు ముగ్గురు ఉన్నారు.కోహ్లీ ఈ ఫార్మాట్‌లో మరికొన్ని సంవత్సరాలు ఆడటం కొనసాగిస్తాడని అభిమానులు ఆశించారు. కానీ, రోహిత్ శర్మ టెస్ట్‌ల నుంచి రిటైర్ అయిన 5 రోజుల తర్వాత కోహ్లీ కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. కోహ్లీ కంటే ముందు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన చాలా మంది భారతీయ ఆటగాళ్ళు ఉన్నారు. కానీ, ఇందులో కొంతమంది ఇంకా రిటైర్మెంట్ ప్రకటించలేదని తెలిస్తే కచ్చితంగా ఆశ్చర్యపోతారు. అలాంటి ఆటగాళ్లు ముగ్గురు ఉన్నారు. 1. జయదేవ్ ఉనద్కద్: జయదేవ్ ఉనద్కట్ ఇప్పటివరకు నాలుగు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ, అతను విరాట్ కోహ్లీ కంటే ముందే టెస్ట్ అరంగేట్రం చేశాడు. 2010లో సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌కు ముందు ఉనద్కద్ తన తొలి టెస్ట్ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ ఎడమచేతి వాటం పేసర్ తన తొలి మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. త్వరలోనే జట్టులో తన స్థానాన్ని కోల్పోయాడు. సంవత్సరాల తరబడి కష్టపడి పనిచేసిన తర్వాత, 2022 చివర్లో బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ కోసం ఉనద్కద్ చివరకు భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కూడా ఉనద్కద్ ఆడాడు. విరాట్ కంటే ముందే ఉనద్కట్ టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇంకా రిటైర్ కాలేదు. కానీ, విరాట్ కెప్టెన్సీలో అతనికి టెస్ట్ ఆడే అవకాశం ఎప్పుడూ రాలేదు. 1. జయదేవ్ ఉనద్కద్: జయదేవ్ ఉనద్కట్ ఇప్పటివరకు నాలుగు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ, అతను విరాట్ కోహ్లీ కంటే ముందే టెస్ట్ అరంగేట్రం చేశాడు. 2010లో సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌కు ముందు ఉనద్కద్ తన తొలి టెస్ట్ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ ఎడమచేతి వాటం పేసర్ తన తొలి మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకో లేకపోయాడు. త్వరలోనే జట్టులో తన స్థానాన్ని కోల్పోయాడు. సంవత్సరాల తరబడి కష్టపడి పనిచేసిన తర్వాత, 2022 చివర్లో బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ కోసం ఉనద్కద్ చివరకు భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కూడా ఉనద్కద్ ఆడాడు. విరాట్ కంటే ముందే ఉనద్కట్ టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇంకా రిటైర్ కాలేదు. కానీ, విరాట్ కెప్టెన్సీలో అతనికి టెస్ట్ ఆడే అవకాశం ఎప్పుడూ రాలేదు.

2. చెతేశ్వర్ పుజారా: ఈ జాబితాలో మరో అనుభవజ్ఞుడైన భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా కూడా ఉన్నారు. ఇషాంత్ శర్మ లాగే, విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో భారతదేశం సాధించిన అనేక విదేశీ విజయాలలో పుజారా కీలక పాత్ర పోషించాడు. పుజారా ఇప్పటివరకు భారత్ తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 3 డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 అర్ధ సెంచరీలతో సహా 7,195 పరుగులు చేశాడు. పుజారా తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను 2010లో న్యూజిలాండ్‌తో ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఆడాడు.


# బాబోయ్ బాహుబలి కారు భయ్యా.ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా



మార్కెట్‌లోని పోటీతత్వాన్ని తట్టుకుంటూ ఎప్పటికప్పుడు న్యూ మోడల్ కార్లను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొస్తోంది ఎంజీ మోటార్స్. ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో టాటా పంచ్, టాటా నెక్సాన్ లాంటి వాటికీ గట్టి పోటీనిస్తూ.. ఇటీవల ఎంజీ మోటార్స్ విండ్సర్ మోడల్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఇక ఇప్పుడు దాని 2.0 వెర్షన్ కింద విండ్సర్ ప్రోను లాంచ్ చేసింది. ఇది ఒక్కసారి చార్జ్ చేస్తే 449 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది. టీవీ9 బృందం మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌కు విండ్సర్ ప్రోలో ప్రయాణించి.. కారు స్పెసిఫికేషన్లపై రివ్యూ చేసింది. విండ్సర్ ప్రోలో 52.9 బ్యాటరీ అమర్చబడి ఉంది. అలాగే నాలుగు టైర్స్‌కి హెక్టర్ అల్లాయ్ వీల్స్ లుక్ ఇచ్చారు. అలాగే ఈ కారుకు ఇప్పుడు ఎలక్ట్రిక్ టెయిల్ గేట్ కూడా ఉంది. బ్యాటరీ ప్యాక్ పెరగడం వల్ల కారు బూట్ స్పేస్ తగ్గింది. ఇది విండ్సర్ కంటే 25 లీటర్లు తక్కువ ఉంటుంది.ఈ ఎలక్ట్రిక్ కారు ప్రారంభ ధర రూ. 17.49 లక్షలుగా ఉంది. అలాగే బ్యాటరీ సెపరేట్‌గా తీసుకుంటే.. దీని ధర రూ. 12.49 లక్షలుగా ఉంది. ఈ ధర మొదటి 8000 బుకింగ్‌లకు మాత్రమే. ఫస్ట్ 24 గంటల్లోనే ఈ కారు సేల్స్ జోరుగా సాగాయి. షిల్లాంగ్ లాంటి కొండ ప్రాంతంలో ఈ కారును అత్యంత సులువుగా నడపవచ్చు. ఇతర లేదా క్రాస్‌ఓవర్ల మాదిరిగా ఇది బోల్డ్‌గా లేకపోయినప్పటికీ.. కొండ ప్రాంతాలలోని చిన్న, ఇరుకైన రోడ్లపై ఈ కారును సునాయాసంగా నడపవచ్చు. గట్టి సస్పెన్షన్‌తో చక్కటి సౌండ్ ఇన్సులేషన్‌తో ఈ కారు మీకు మంచి రైడ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ విండ్సర్ ప్రోను పూర్తిగా ఛార్జ్ చేస్తే.. దాదాపుగా 320 కిమీ నుంచి 350 కిమీ. డ్రైవ్ చేయవచ్చు. ఇక కారులోని టచ్‌స్క్రీన్‌పై ఉన్న ఆప్షన్స్‌ను కంట్రోల్ చేయడం అంత తేలికైన పని కాదు. కారులో స్విచ్‌లు లాంటివి ఎక్కువగా లేకపోవడంతో.. ప్రతీసారి టచ్ స్క్రీన్ ద్వారా ప్రక్రియను పూర్తి చేయడం కష్టతరం అని చెప్పొచ్చు.

మోటార్స్ ఆటోమోటివ్ ప్రపంచంలో ఓ సంచలనం అని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు ట్రెండ్‌కు తగ్గట్టుగా సరికొత్త మోడల్స్ మార్కెట్‌లోకి అందుబాటులో ఉంచుతూ.. మిగతా పోటీదారులకు గట్టి పోటీనిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఈ కార్ల తయారీలో అందరూ మహిళలే పాల్గోవడం గమనార్హం. వంటి ఆవిష్కరణలను పరిశ్రమలో మొదటిసారిగా తెచ్చింది ఈ సంస్థే. మొదట ఇది మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. తర్వాత కామెట్‌తో మార్కెట్‌లో విప్లవాన్ని తెచ్చింది. ఇక విండ్సర్ కారు అయితే.. పోటీదారులను ఆశ్చర్యపరిచింది. ఇది టాటా మోటార్స్ పంచ్, నెక్సాన్ వంటి మోడల్స్‌కి పోటీనిచ్చింది. ఒక్క టాటా పంచ్, టాటా నెక్సాన్ మాత్రమే కాదు.. హ్యుందాయ్ క్రెటా టాటా కియా వంటి కార్లకు కూడా పోటీనిస్తోంది.

# జస్ట్ మిస్డ్ కాల్, ఫీగా మీ పీఎఫ్ అకౌంట్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు




ప్రావిడెంట్ ఫండ్ బ్యాలెన్స్ చెక్ చేయడానికి పాస్‌బుక్ వెబ్‌సైట్‌తో మీరు సమస్యలను ఎదుర్కొంటున్నారా? చింతించకండి! ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ మిస్డ్ కాల్ సర్వీస్, %ూమీ% సర్వీస్ వంటి అవాంతరాలు లేని ప్రత్యామ్నాయాలను అందిస్తుంది. ఇంటర్నెట్ యాక్సెస్ అవసరం లేకుండా లేదా సాంకేతిక లోపాలను నావిగేట్ చేయకుండా మీ బ్యాలెన్స్‌ను తక్షణమే చెక్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ వెబ్‌సైట్ డౌన్ అయితే లేదా మీరు లాగిన్ సమస్యలను ఎదుర్కొంటే మిస్డ్ కాల్, సేవలతో మీ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం..మిస్డ్ కాల్ సర్వీస్ ఉపయోగించి బ్యాలెన్స్ ఎలా తనిఖీ చేయాలి?యూనిఫైడ్ పోర్టల్‌లో మొబైల్ నంబర్ యాక్టివేట్ అయి ఉండాలి. ఏదైనా ఒకటి అందుబాటులో ఉండాలి. . బ్యాంక్ ఖాతా నంబర్. . ఆధార్ పాన్. ఇక ఆ తర్వాత మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 9966044425 కు డయల్ చేయండి. రెండు రింగ్‌ల తర్వాత కాల్ దానికదే డిస్‌కనెక్ట్ అవుతుంది. కాల్ కట్ అయిన కొద్ది సేపటికే మీ తాజా బ్యాలెన్స్, చివరి సహకార వివరాలతో మీకు వస్తుంది. అయితే ఈ సర్వీస్ పూర్తయిన -యాక్టివేట్ చేయబడిన సభ్యులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. మీరు సమస్యలను ఎదుర్కొంటే మీ కంపెనీ లేదా పోర్టల్ ద్వారా మీ అప్డేట్ చేసుకోవాలి. సర్వీస్ ఉపయోగించి బ్యాలెన్స్ ఎలా తనిఖీ చేయాలి?మీ బ్యాలెన్స్‌ను తక్షణమే యాక్సెస్ చేయడానికి సేవ మరొక ఆఫ్‌లైన్ పద్ధతి అందుబాటులో ఉంది. దీని కోసం మీ యాక్టివేట్ చేయబడి, ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతాతో లింక్ అయి ఉండాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి పంపాలి. పోర్టల్‌లో పూర్తి చేయాలి. 7738299899 కు అని మేసేజ్ పంపాలి. స్థానంలో మీ 12-అంకెల యూనివర్సల్ ఖాతా నంబర్‌ను ఎంటర్ చేయాలి. స్థానంలో మీకు నచ్చిన భాషలోని మొదటి మూడు అక్షరాలను ఎంటర్ చేయాలి.

# వారసత్వపు ఆస్తులపై కుమార్తెలకు హక్కు నిల్ ప్రత్యేక పరిస్థితులు ఇవే



హిందూ వారసత్వ (సవరణ) చట్టం, 2005 ప్రకారం కుమార్తెలకు వారి తండ్రి ఆస్తిలో సమాన హక్కులను కల్పించింది. అయితే ఈ హక్కు నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది. తండ్రి తన సొంత సంపాదనతో ఆస్తిని కొనుగోలు చేస్తే దానిపై అతనికి పూర్తి హక్కులు ఉంటాయి. అతను ఆస్తిని అమ్మినా, బహుమతిగా ఇచ్చినా, లేదా తన వీలునామాలో ఎవరికైనా ఇచ్చినా, నిర్ణయం పూర్తిగా అతనిదే. అది పూర్వీకుల ఆస్తి కాకపోతే కుమార్తెలకు ఆటోమేటిక్ చట్టపరమైన హక్కు ఉండదు. అయితే తండ్రి తన వీలునామాలో కుమార్తె గురించి పేర్కొంటే ఆమె ఆస్తికి అర్హులు అవుతుంది.2005 కి ముందు విభజనపూర్వీకుల ఆస్తిని 2005 కి ముందు చట్టబద్ధంగా విభజించి రిజిస్టర్ చేస్తే, కుమార్తెలు దానిపై హక్కులు పొందలేరు. కోర్టులు అలాంటి మునుపటి విభజనలను చెల్లుబాటు అయ్యేవిగా సమర్థించాయి. అయితే విభజన అసమానంగా ఉంటే దానిని కోర్టులో సవాలు చేయవచ్చు. బహుమతిగా ఇచ్చిన ఆస్తిపూర్వీకులు ఆస్తిని ఎవరికైనా బహుమతిగా ఇచ్చి, ఆ గిఫ్ట్ డీడ్ చట్టబద్ధంగా చెల్లుబాటు అయితే కుమార్తెలకు ఆ ఆస్తిపై హక్కు ఉండదు. చట్టబద్ధంగా ఇచ్చిన అలాంటి బహుమతులను చట్టం రద్దు చేయదు. హక్కు విడుదలకుమార్తె డబ్బు లేదా ఇతర ప్రయోజనాల కోసం ఆస్తిలో తన వాటాను స్వచ్ఛందంగా వదులుకునే ఒప్పందంపై సంతకం చేస్తే ఉదాహరణకు, ఆమె తన హక్కును కోల్పోతుంది. అయితే ఒప్పందం ఒత్తిడి లేదా మోసంతో సంతకం చేస్తే ఆమె దానిని కోర్టులో సవాలు చేయవచ్చు. వీలునామా నుంచి మినహాయి ంపుతండ్రి చెల్లుబాటు అయ్యే వీలునామాను రూపొందించి తన కుమార్తెను ఆస్తిని వారసత్వంగా లభించదు.

# తనకు సంబంధం లేకుండా బలైన హాజెల్‌వుడ్



భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య దాడులు ప్రస్తుతానికి తగ్గినప్పటికీ రెండు దేశాల మధ్య మాటల దాడులు మాత్రం ఆగడం లేదు. రాజకీయంగా వేడి కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఇరు దేశాల గురించి రకరకాల ఫేక్ పోస్ట్‌లు ప్రత్యక్ష్యమవుతున్నాయి. సంబంధం లేని వ్యక్తుల పేర్లతో అకౌంట్లను క్రియేట్ చేసి వారి పేరుతో ఫేక్ మెసేజ్‌లను సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ వివాదంలోకి ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జాష్ హాజెల్‌వుడ్ పేరు రావడంతో అతడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.హాజెల్‌వుడ్ సోషల్ మీడియా ద్వారా భారత్‌కు అనుకూలంగా, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. %--%మీ పోరాటం కేవలం భారత్ కోసమే కాదు.. సురక్షితమైన ప్రపంచం కోసం అని జాష్ హాజెల్‌వుడ్ భారత సైన్యానికి మద్దతు పలికినట్టు సోషల్ మీడియాలో ఓ ఫేక్ పోస్ట్ వైరల్ అవుతోంది. దీంతో హాజెల్‌వుడ్‌పై పాక్ అనుకూల వాదులు విమర్శలు ఎక్కుపెట్టారు. ఆ విమర్శల గురించి ఆస్ట్రేలియా మీడియాలో వార్తలు మొదలయ్యాయి.ఆ ఫేక్‌న్యూస్ వార్తలు బాగా వైరల్ కావడంతో హాజెల్‌వుడ్ మేనేజర్ స్పందించారు. హాజెల్‌వుడ్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో కానీ, ట్విటర్‌లో కానీ అకౌంట్లు లేవని స్పష్టం చేశారు. హాజెల్‌వుడ్ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఆర్సీబీ యాజమాన్యం ఆ ఫేక్ అకౌంట్ నుంచి ఆ పోస్ట్‌ను డిలీట్ చేసేసింది.

# కోహ్లీ-రోహిత్‌కు సూపర్ న్యూస్ బీసీసీఐని మెచ్చుకోవాల్సిందే



విరాట్ కోహ్లీ-రోహిత్ శర్మ.. వీళ్లు లేని టీమిండియాను ఊహించలేం. ఇకపై టెస్టుల్లో ఈ సీనియర్లు ఆడరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు అభిమానులు. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరు స్టార్లు.. భారత బ్యాటింగ్‌కు మూలస్తంభంగా ఉంటూ వచ్చారు. సొంతగడ్డతో పాటు ఓవర్సీస్ సిరీస్‌ల్లోనూ భారత్ హవా నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. అలాంటి దిగ్గజాలు హఠాత్తుగా రిటైర్‌మెంట్ ప్రకటించడంతో అంతా వాళ్ల కెరీర్, సాధించిన ఘనతల్ని నెమరు వేసుకుంటున్నారు. అదే సమయంలో పెన్షన్, ఆదాయం లాంటి ఇతర అంశాలనూ చర్చించుకుంటున్నారు. ఇద్దరి కాంట్రాక్ట్‌ల విషయంలో సంచలన నిర్ణయం తప్పదని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ సెక్రటరీ క్లారిటీ ఇచ్చారు. ఆయన ఏం అన్నారంటే..నో చేంజ్‌టెస్టుల నుంచి వైదొలిగిన కోహ్లీ-రోహిత్.. ఇప్పటికే టీ20ల నుంచి తప్పుకున్నారు. ఇకపై వన్డేల్లో మాత్రమే కొనసాగనున్నారు. దీంతో వీళ్ల సెంట్రల్ కాంట్రాక్ట్ విషయంలో బీసీసీఐ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఏ ప్లస్ కేటగిరీలో ఉన్న విరాట్-రోహిత్ ఏ కేటగిరీకి పడిపోయే చాన్స్ ఉందని.. దీని వల్ల బోర్డు నుంచి వాళ్లు అందుకునే పారితోషికం రూ.7 కోట్ల నుంచి రూ.5 కోట్లకు పడిపోతుందని రూమర్స్ వినిపించాయి. ఈ సమయంలో బీసీసీఐ సెక్రెటరీ దేవజిత్ సైకియా దీనిపై స్పష్టత ఇచ్చారు. కోహ్లీ-రోహిత్ ఏ ప్లస్ గ్రేడ్‌తోనే కొనసాగుతారని.. ఇందులో ఎలాంటి మార్పూ ఉండబోదన్నారు. భారత క్రికెట్‌లో వాళ్లు కీలక భాగమని, గ్రేడ్ ఏ ప్లస్‌లో ఉండేవారికి అందే అన్ని సౌకర్యాలు ఈ దిగ్గజాలకు ఇస్తామన్నారు. దీంతో ఈ టీమిండియా స్టార్ల కాంట్రాక్ట్‌లపై వస్తున్న రూమర్స్‌కు చెక్ పడినట్లయింది.

# పీఎం కిసాన్ 20వ విడత డబ్బులు పడేది అప్పుడే..



దేశంలో రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన. ఈ స్కీం ద్వారా అర్హులైన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000లను మూడు విడతలుగా అందిస్తారు. ఈ క్రమంలో ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి మధ్య ఈ నిధులను పంపిణీ చేస్తారు. ఇప్పటికే 19వ విడత మొత్తం రూ.2,000 ఫిబ్రవరిలో రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఇక, 20వ విడత సాయం కోసం రైతులు సిద్ధంగా ఉన్నారు. అయితే, ఈ విడత వాయిదా తేదీ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ 20వ విడత జూన్‌లో రావచ్చని తెలుస్తోంది.కేవైసీ చేసుకున్నారా లేదా..తదుపరి వాయిదా మీ ఖాతాకు సకాలంలో రావాలంటే చేసుకోవడం చాలా ముఖ్యం. కేవైసీ అప్‌డేట్ లేని అకౌంట్లకు పీఎం కిసాన్ డబ్బులు రావు. కాబట్టి పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసుకోవాలి. అంటే కిసాన్ నమోదిత రైతులకు తప్పనిసరి. మీరు రెండు విధాలుగా చేసుకోవచ్చు. మొదటిది వెబ్ సైట్ ద్వారా చేసుకోవడం. రెండోది మీ సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్)ని సందర్శించి కేవైసీ వివరాలను మార్చుకోవచ్చు.

# స్టాక్ మార్కెట్లకు మళ్లీ లాభాలు ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే



సోమవారం, మంగళవారాల్లో భారీ లాభ, నష్టాలు చవిచూసిన దేశీయ సూచీలు బుధవారం ఓ మోస్తారు లాభాలను ఆర్జించాయి. గరిష్టాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో మంగళవారం నష్టాలను చవిచూసిన సూచీలు బుధవారం స్థిరంగా రాణించాయి. బుధవారం సెన్సెక్స్ 182 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా అదే బాటలో నడిచి 88 పాయింట్లు పైకి ఎగబాకింది (%దీబంఅఅవం చీవషం).మంగళవారం ముగింపు (81, 148)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 130 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఉదయం అంతా లాభాల్లోనే కొనసాగింది. అయితే మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుని చివర్లో మళ్లీ కోలుకుంది. సెన్సెక్స్ బుధవారం 80,910-81,691 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు 182 పాయింట్ల లాభంతో 81,330 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలా డింది. 88 పాయింట్ల లాభంతో 24, 666 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో టిటాగర్, ఏబీ క్యాపిటల్, సెయిల్, ఎన్‌బీసీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఆర్ఈసీ, పతంజలి ఫుడ్స్, ఆసియన్ పెయింట్స్, సిప్లా షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 615 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 139 పాయింట్లు కోల్పోయింది.

# తెలుగు రాష్ట్రాలలో బంగారం ధరలు..



బంగారానికి మార్కెట్ ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. గత కొంత కాలం నుంచి గోల్డ్ ధరలు పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత మూడు నాలుగు రోజుల నుంచి గోల్డ్ ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం తెలుగు రాష్ట్రాలలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 88,819గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 96,899గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 88,827గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 96,907గా ఉంది. ఇక విజయవాడలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 88,825గా ఉంది. అలాగే 24 క్యారెట్ల 96,905గా ఉంది.

# షాకింగ్.. విమానం నుంచి దూకేసిన టాలీవుడ్ హీరోయిన్

సినీ ఇండస్ట్రీలో హీరోయిన్ కాలం చాల తక్కువ 4–5 ఏళ్లు రాణిస్తేనే ఆడియన్స్ కు బోర్ కొడుతుంది. అందుకే హీరోల కంటే హీరోయిన్లే ఎప్పటికప్పుడు మారుతూ ఉంటారు. అలా ప్రస్తుతం టాలీవుడ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే హవా ఇప్పుడు నడుస్తోంది. మహారాజ రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకెళ్తోందీ ముద్దుగుమ్మ. ముంబైకు చెందిన ఈ బ్యూటీ ప్రస్తుతం యంగ్ హీరో రామ్ తో ఓసినిమాలో నటిస్తున్నట్లు టాక్. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న కాంత సినిమాలో భాగ్య శ్రీనే హీరోయిన్ గా నటిస్తోంది. అయితే తాజాగా ఈ హాట్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే దుబాయ్ లో స్కై డైవింగ్ చేసింది.

ఇందులో భాగంగా విమానంలో ఆకాశంలో చాలా ఎత్తుకు తీసుకెళ్లారు స్కై డైవింగ్ సిబ్బంది. అక్కడి నుంచి దూకేస్తారు. చూడటానికి చాలా ఈజీగా అనిపిస్తున్నప్పటికీ.. ఇలాంటివి చేయాలంటే చాలా ధైర్య సాహసాలు కావాలి. ఇప్పుడు ఈ అడ్వెంచర్ చేసి తన చిన్న చిన్న కోరికలని భాగ్యశ్రీ నెరవేర్చుకుంటోంది. భాగ్య శ్రీ స్కై డైవింగ్ చేసిన వీడియో ఇన్ స్టా గ్రామ్ లో వైరల్ గా మారింది.



ఇక భాగ్య శ్రీ బోర్సే ప్రస్తుతం హీరో రామ్ పోతినేనితో ఓ సినిమా చేస్తోంది. అయితే ఆమె రామ్ తో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇద్దరూ పెళ్లి కూడా చేసుకోబుతున్నారని టాక్ వినిపిస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వీళ్లిద్దరూ ఒకే రూమ్ లో కలిసి ఉన్న ఫోటోలు ఇటీవల కాలంలో నెట్టింట హల్ చల్ చేశాయి

# ఆ దేశానికి వెళ్లొద్దు, ఖర్చు పెట్టొద్దు ఎందుకో తెలుసుకోండి

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ సోషల్ మీడియా వేదికగా ఓ దేశంపై నిప్పులు చెరిగారు. విహార యాత్రలకు ఇకపై ఆ దేశానికి వెళ్లొద్దని.. ఇన్నాళ్లు వారికి టూరిజం పేరుతో ఆ దేశంలో బిలియన్ డాలర్లు చేస్తుంటే.. వారు ఈ తరహాగా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి దేశాలకు భారతీయులు వెళ్లాల్సిన అవసరం లేదని హితవు పలికారు. దీంతో ఈ పోస్ట్ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. టర్కీ దేశంపై ఫైర్..ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా– పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా “ఆపరేషన్ సిందూర్ “ చేపట్టింది భారత ప్రభుత్వం. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు మృతి చెందడం, పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగడం.. భారత్ తిరిగి సరైన రీతిలో బుద్ది చెప్పడం జరిగింది. ఇరు దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో పాక్‌కు మద్దతుగా టర్కీ నిలిచింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఎర్డోగాన్ కలిసి వారితో సత్సంబంధాలు కొనసాగిస్తామని టర్కీ ప్రెసిడెంట్ ఎర్డోడాన్ తెలిపారు.



పాకిస్థాన్ కి వత్తాసు పలకడమే కాకుండా పహల్గాం ఉగ్రదాడిని ఖండించకపోవడం గమనార్హం. మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు పట్ల కూడా సానుభూతి వ్యక్తం చేయకపోయవడం విమర్శలకు దారి తీసింది. దీనిపై హీరో నిఖిల్ ఫైరయ్యారు. ఇకపై ఎవరూ కూడా టర్కీని సందర్శించవద్దని భారతీయులను కోరారు. టర్కీలో భారతీయులు ప్రతి సంవత్సరం బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తారని వ్యాఖ్యానించారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాల కోసం ఇకపై డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు నిఖిల్. విహారయాత్రల కోసం అలాంటి దేశాలకు వెళ్లొద్దని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్ విదేకగా ఇది చదవండి అంటూ ఓ ఆర్టికల్ ని సైతం షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన దేశాల్లో టర్కీ, చైనా ఉన్నాయి. ఇప్పటికే టర్కీ యాపిల్స్‌ను సైతం దిగుమతి చేయడాన్ని భారత ప్రభుత్వం ఆపేసింది. మరోవైపు నిఖిల్ సిద్ధార్థ్ ప్రస్తుతం భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో “స్వయంభూ” మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా చేస్తుండగా.. పాన్ ఇండియా రేంజ్‌లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# మళ్లీ ఇన్నాళ్లకు ఓకే చెప్పిన పవన్ కళ్యాణ్..

ఎన్నో ఏళ్ల చీకటికి పొద్దు పొడిచిందయ్యో ఇయ్యాలే.. అనే ఈ సాంగ్ లిరిక్ రీసెంట్ గా వచ్చిన యానిమల్ సినిమా లోనిది. ఆ పాట, ఆ సినిమా ఎంత సూపర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అంతా కూడా ఇప్పుడు అదే లిరిక్ ని తెగ వినేస్తున్నారు.. చెబుతున్నారు అనడంలో సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవన్ కళ్యాణ్.. ఇన్నాళ్లు రాజకీయాల పరంగా అలుపెరగని యోధుడిలా దూసుకుపోతే.. ఇప్పుడు సినిమాల పరంగా స్పీడ్ పెంచారు.

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ‘ఉస్తాద్ భగత్ సింగ్’, ‘హరిహర వీరమల్లు’ ఉన్నాయి. ఎలక్షన్స్ లోపు ఆ సిని మాలు కంప్లీట్ కాకపోవడం.. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం చకచకా జరిగిపోయాయి. అయితే రీసెంట్ గానే ‘ ‘హరిహర వీరమల్లు’ సినిమాలకు సంబంధించి షూటింగ్ లో పాల్గొన్నారు. అయితే మధ్యలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కి సింగపూర్ లో అగ్నిప్రమాదం జరగడంతో హుటాహుటిన అక్కడికి బయలుదేరి వెళ్ళడం.. రెండు రోజులు అక్కడే ఉండడం.. ఇండియాకి తిరిగి రావడం జరిగింది. దీంతో ఆ చిత్రాల షూటింగ్ కి బ్రేక్ పడింది.అయితే తిరిగి మళ్లీ షూటింగ్స్ లో పాల్గొంటున్న పవన్ ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాకు సంబంధించి తన వంతు కంప్లీట్ చేసేశారు. అలానే సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న “ఓజీ” మూవీ షూటింగ్ లో సైతం నిన్నటి నుంచి పాల్గొంటున్నారు. ఇక ఈ క్రమంలోనే “ఉస్తాద్ భగత్ సింగ్” సినిమాను సైతం మళ్లీ పట్టాలెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. మైత్రీ









మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇన్ని రోజులు మిగిలిన సినిమాల గురించి ఒక అప్డేట్ అయిన ఇస్తున్నారు కానీ ఉస్తాద్ భగత్ సింగ్ గురించి ఏ అప్డేట్ రావడం లేదు. దీంతో ఈ సినిమా ఆగిపోయిందని వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెడుతూ మూవీ షూటింగ్ మళ్లీ కొద్దిరోజుల్లోనే ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేశాడట హరీష్ శంకర్. ఓజీపూర్తి అయిన వెంటనే ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్ పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట.మొదట భవదీయుడు భగత్ సింగ్ అని ఈ మూవీని అనౌన్స్ చేయగా.. ఆ తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ గా మార్చారు. గబ్బర్ సింగ్‌తో ఇండస్ట్రీ హిట్ కొట్టిన పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో మళ్లీ సినిమా రాబో తుండడంతో భారీ అంచనాలు నెలకున్నాయి. వరుస ఫ్లాప్ లతో ఉన్న హరీష్ ఈసారి హిట్ కొట్టి అన్ని లెక్కలు సరిచేస్తారని భావిస్తున్నారు. మరోవైపు పవన్ ఈ చిత్రం కోసం ఏకంగా 170 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇక పవర్ స్టార్ ఖుషి అవుతున్నారు.

# రాంగ్ రూట్లో కారు నడుపుతూ పోలీసుల దగ్గర బుక్ అయిన యంగ్ హీరో

రాంగ్ రూట్ లో కారు నడుపుతూ వస్తున్న ఓ యువకుడికి కానిస్టేబుల్ షాక్ ఇచ్చాడు. ఇది కరెక్ట్ కాదంటూ వారించడంతో కారును వెనక్కి తిప్పుకొని వెళ్లిపోయాడు. అయితే ఆ కారు నడుపుతున్న వ్యక్తి టాలీవుడ్ యంగ్ హీరో. ఈ తతంగం అంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. రూల్స్ విషయంలో పబ్లిక్ అయినా, సెలబ్రిటీలు అయినా అందరూ సమానమే అని చెప్పడానికి ఇదో ఉదాహరణ అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఇంతకీ రాంగ్ రూట్లో కారు నడుపుతూ అడ్డంగా బుక్ అయిన హీరో ఎవరా అనుకుంటున్నారా.. మన బెల్లం బాబే. తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోల్లో “బెల్లంకొండ సాయి శ్రీనివాస్” కూడా ఒకరు. ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ కొడుకుగా.. సాయి శ్రీనివాస్ సినీ బ్యాగ్రౌండ్ ఉన్నటు వంటి కుటుంబం నుంచి





వచ్చినప్పటికీ.. తనదైన శైలిలో విభిన్న పాత్రలు చేస్తూ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు.

అల్లుడు శ్రీను సినిమాతో హీరోగా వెండితెర ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్.. ఆ తర్వాత స్పీడున్నోడు, జయ జానకి నాయక, రాక్షసుడు, సీత, అల్లుడు అదుర్స్ వంటి చిత్రాల్లో నటించాడు. రీసెంట్ గానే ఛత్రపతి సినిమాను హిందీలో రీమేక్ చేసి బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చాడు. ఆ సినిమా భారీ డిజాస్టర్ గా నిలవడంతో.. కొంచెం గ్యాప్ తీసుకొని “భైరవం” అనే మూవీతో ప్రేక్షకుల ముందు రాబోతున్నాడు. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నాడు సాయి శ్రీనివాస్.భైరవం సినిమాలో సాయి శ్రీనివాస్ తో పాటు మంచు మనోజ్, నారా రోహిత్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ డైరెక్టర్ శంకర్ కుమార్తె అదితి శంకర్ హీరోయిన్ గా నటిస్తోంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

అలానే ఆ మూవీతో పాటు కిష్కిందపురి, టైసన్ నాయుడు, హైందవ వంటి సినిమాలను లైన్‌లో పెట్టాడు ఈ యంగ్ హీరో. మరోవైపు ట్రాఫిక్ కానిస్టేబుల్ తీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## అనుకున్నంతయింది.. కింగ్ డమ్ రిలీజ్ వాయిదా



ది ఫ్యామిలీ స్టార్ చిత్రం తర్వాత విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం కింగ్‌డమ్ భాగ్యశ్రీ బోర్సే కథానాయిక కాగా అనరుధ్ సంగీతం అందిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా విషయంలో గత పది పది హేను రోజులుగా వినిపిస్తున్న వార్తలు నిజమేమని తాజాగా మేకర్స్ తీసుకున్న నిర్ణయంతో తెలుస్తోంది. మే 30వ తేదీన విడుదల కావాల్సిన ఈ చిత్రం, జూలై 4వ తేదీకి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.సినిమా టికెట్లుఈ సందర్భంగా వారు సోషల్ మీడియా వేదికగా ఓ లెటర్ రిలీజ్ చేశారు..

“మా ప్రియమైన ప్రేక్షకులకు.. మే 30న విడుదల కావాల్సిన మా ‘కింగ్‌డమ్’ సినిమాను జూలై 4న విడుదల చేయనున్నామని తెలియజేస్తున్నాము. ముందుగా అనుకున్నట్టుగా మే 30వ తేదీకే సినిమాని తీసుకురావాలని ఎంతగానో ప్రయత్నించాము. కానీ, మన దేశంలో ఇటీవల ఊహించని సంఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రమోషన్‌లు, వేడుకలు నిర్వహించడం కష్టతరమని భావించి, ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.


## ఒకేరోజు.. ఢీకొంటున్న ముగ్గురు కమెడియన్లు





తమిళనాట ఈ వారం థియేటర్లలో చాలా ఆసక్తికరమైన పోటీ నెలకొంది. మాములుగా అయితే పండుగలు, సెలవుల సమయాల్లో భారీ , పెద్ద స్టార్ల సినిమాలు ఒక దానితో పోటీ పడి మరోటి ఒకే సారి మూడు నాలుగు సినిమాలు రిలీజ్ అవుతూ బాక్సాఫీస్ హంగామా చేసేవి. కానీ ఇప్పుడు ఆ శుక్రవారం తమిళ బాక్సాపీస్ వద్ద పెద్ద పేరున్న హీరోల చిత్రాలు కాకుండా ముగ్గురు టాప్ కమెడియన్లు హీరోలుగా నటించిన చిత్రాలు విడుదలవుతుండం విశేషం.వీటిలో ప్రధానంగా డీడీ అంటూ వరుస హర్రర్, కామెడీ చిత్రాలతో వస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న సంతానం హీరోగా నటించిన డీడీ నెక్ట్స్ లెవల్ సినిమా ఉండగా మరోవైసు ఇప్పటికే విడుదల, గరుడన్, వంటి చిత్రాలతో హీరోగా సెటిల్ అయిన సూరి నటించిన మామన్ ఇక అందరికీ సుపరిచితమైన యోగిబాబు మెయిన్ లీడ్‌గా నటించిన ‘జోరా కై తట్టుంగ’ మూవీలు ఉన్నాయి. అయితే వీటిలో సంతానం నటించిన డీడీ నెక్ట్స లెవల్ సినిమాను ప్రముఖ నిహారికా ఫిలింస్ తెలుగులోను అనువదించి విడుదల చేస్తుండడం విశేషం.ఈ ముగ్గురు హస్యనటులుగా తమిళ నాట దశాబ్ద కాలంగా టాప్ పోజిషన్‌లో ఉంటూ తమకంటూ ఓ ప్రత్యేకతను దక్కించుకున్నారు. అలాంటిది ఈ ముగ్గురు హాస్యనటుల చిత్రాలు యాదృశ్చికంగా ఈ నెల 16నే విడుదల అవుతుండడం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించకుంది.సంతానం నటించిన ‘డీడీ నెక్ట్సలెవల్’ కామెడీ హార్రర్ జానర్ కాగా, సూరి నటించిన ‘మామన్’ ఫ్యామిలీ సెంటిమెంట్‌తో కూడిన చిత్రం, యోగిబాబు నటించిన ‘జోరా కై తట్టుంగ’ చిత్రం క్రైమ్ థ్రిల్లర్. ఈ ముగ్గురి చిత్రాలపై తమిళనాట ప్రేక్షకుల్లోచాలా ఆసక్తి ఉండగా ఆ పోటీలో ఎవరు విజయం సాధిస్తారనే అంశం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మరో రెండు రోజుల్లో ఈ ఫలితం తేలనుంది.

## అనా డి అర్మాస్.. బాలేరినా ఫైనల్ ట్రైలర్ వచ్చేసింది



ప్రపంచవ్యాప్తంగా జాన్ విక్ సినిమాలకు ఉండే ఆదరణే ప్రత్యేకం. ఇప్పుడు వస్తున్న ఔట్ అండ్ ఔట్ వయలెన్స్ సినిమాలన్నింటికీ ఆ చిత్రమే మూలం అనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికే నాలుగు భాగాలుగా వచ్చిన ఈ చిత్రం ఒకదాన్ని మించి మరోటి విజయం సాధించాయి. హీరో కీను రీవ్స్ ఓవర్‌ఫైట్ ఇంటర్నేషనల్ స్టార్‌ను సైతం చేశాయి.ప్రస్తుతం ఈ సిరీస్‌లో 5వ చిత్రం కోసం ప్రయత్నాలు జరుగుతుండగా ఈ సినిమాలో ఓ కీలక పాత్ర అయినా బాలేరినా క్యారెక్టర్‌ను స్టాండ్ ఎలోన్ సినిమాగా మారుస్తూ ఓ కొత్త యాక్షన్ సినిమా రూపొందించారు. దానికి బాలేరినా ఫ్రం ది వరల్డ్ ఆఫ్ జాన్ విక్ అంటూ ప్రచారం సైతం చేశారు.కుర్రకారు కలల రాణి, విశ్వ వ్యాప్తంగా విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న అనా డి అర్మాస్ ఈ బాలేరినా మూవీ టైటిల్ క్యారెక్టర్‌లో నటించగా అంజెలికా హస్టన్, గాబ్రియేల్ బైర్నే, లాన్స్ రెడ్డిక్, కాటాలినా శాండినో మోరెనో, నార్మన్ రీడస్, ఇయాన్ మెక్‌షేన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కీను రీవ్స్ సైతం ఓ రోల్‌లో కనిపించనున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది.ఇప్పటికే ఈ మూవీకి సంబంధించి విడుదల చేసిన టీజర్లు సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. జూన్6న ప్రపంచ వ్యాప్తంగా అయా భాషలలోనూ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మంగళవారం ఈ చిత్ర ఫైనల్ ట్రైలర్ విడుదల చేశారు.ఈ ట్రైలర్ సైతం జాన్ విక్ సినిమా తరహాలోనే ఫుల్ యాక్షన్ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఇంకెఎందుకు ఆలస్యం ఇప్పుడే చూసేయండి మరి.

## అట్టహాసంగా కాన్స్‌ఫెస్టివల్ ప్రారంభం.. భారత్ నుంచి ఆ ఒక్క చిత్రమే



ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 78వ కాన్స్ 2025చిత్రోత్సవ వేడుక మంగళవారం ఫ్రాన్స్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా హాలీవుడ్ సెలబ్రిటీలు సందడి చేశారు. కార్యక్రమానికి వివిధ వస్త్రధారణల్లో హాజరై ఫెస్టివల్‌కు కొత్త కళ తీసుకువచ్చారు. అనంతరం మరో పక్షం రోజుల్లో వందేళ్లు పూర్తి చేసుకోబోతున్న చార్లీచాప్లిన్ ‘గోల్డ్ రష్’ చిత్రాన్ని ప్రదర్శించారు. త్వరలో కొన్ని సెలక్ట్ చేసిన చిత్రాలు ‘మిషన్ ఇంపాజిబుల్ : ది ఫైనల్ రెకనింగ్’, ‘హయ్యెస్ట్ 2 లోయెస్ట్’ వంటి వాటిని ప్రదర్శించనున్నారు. ఫెస్టివల్‌ను పురస్కరించుకుని లెజండరీ యాక్టర్ రాబర్ట్ డి నీరోకు గౌరవ పామ్ డి’ఓర్ అవార్డును లియోనార్డో డికాప్రియో అందజేశాడు. కాగా ఈ ఉత్సవం మరో పది రోజులు (మే24) వరకు జరుగనుంది.ఇక మన దేశం నుంచి ఈ దఫా పామ్ డి’ఓర్ పోటీలో ఏ చిత్రం ప్రదర్శించేందుకు అర్హత పొందక పోయినప్పటికీ 1970లలో సత్యజిత్ రే తెరకెక్కించిన ‘అరణ్యేర్ దిన్ రాత్రి’ చిత్రాన్ని మే 19న ‘కాన్స్ క్లాసిక్’ విభాగంలో 4కే వెర్షన్‌లో ప్రదర్శించనున్నారు. సినిమాలో గిరిజన సంతల్ అమ్మాయి దులిగా నటించిన సిమీ గరేవాల్ కాన్స్ రెడ్ కార్పెట్‌పై అడుగుపెట్టనున్నారు.మరోవైపు ఎప్పటిలానే ఈ సారి కూడా బాలీవుడ్ నుంచి అగ్ర నటీమణులతో పాటు ‘లాపతా లేడీస్’ ఫేమ్ నితాన్షి గోయల్ అటెండ్ కానున్నారు. ఇండియా నుంచి తొలిరోజు బాలీవుడ్, టాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా ఆకట్టుకుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794